
వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మననేత్రం
Follow
పేజీలు 10
శుక్రవారం, నవంబరు 21, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## బండి సంజయ్, కేటీఆర్‌లకు హైకోర్టులో భారీ ఊరట

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ఊరట లభించింది. వారిపై నమోదైన కేసులను న్యాయస్థానం కొట్టివేసింది. 2023లో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంలో బండి సంజయ్‌పై కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, ఎన్నికల కోడ్ ఉల్లంఘించారనే ఆరోపణలతో కేటీఆర్, గోరటి వెంకన్నలపై సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. రాజకీయ కక్షల కారణంగానే కేంద్ర మంత్రిపై కేసు నమోదు చేశారని బండి సంజయ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు, దర్యాప్తులో పూర్తి వివరాలు లేవని పేర్కొన్న హైకోర్టు, ఈ కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# గ్రేటర్‌లో మరో బైఎలక్షన్

హైదరాబాద్, నవంబర్ 20 : జూబ్లీహిల్స్ చేజారిపోయింది. గ్రేటర్‌లో మరో బైఎలక్షన్ రాబోతోంది. ఈ సారి మాత్రం తగ్గేదేలే. గెలిచి తీరాల్సిందే. బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ఇదే పట్టుదలతో ఉందట. ఫిరాయింపు కేసులో దానం నాగేందర్‌పై వేటు పడుతుందని, ఉప ఎన్నిక వస్తుందని నమ్ముతున్న గులాబీ పార్టీ..బలమైన అభ్యర్థి కోసం వేట మొదలుపెట్టింది. ఖైరతాబాద్‌లో పీజేఆర్ బ్రాండ్‌తో మైలేజ్ పొందే స్కెచ్ వేస్తోందట. అయితే అక్క, లేకపోతే తమ్ముడిని బరిలో దించాలని ప్లాన్ చేస్తున్నారట గులాబీ దళపతి కేసీఆర్.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తెలంగాణ పాలిటిక్స్‌ను పీక్ లెవల్‌కు తీసుకెళ్లింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నువ్వా నేనా అన్నట్లుగా తలపడగా..చివరకు అధికార పార్టీకి విజయం సొంతమైంది. జూబ్లీహిల్స్ రిజల్ట్‌పై ఎన్నో హోప్స్ పెట్టుకున్న బీఆర్ఎస్ పార్టీకి..నిరాశే మిగిలింది. ఇంతలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేల ఎపిసోడ్‌లో డెవలప్‌మెంట్స్ వస్తుండటం కారు పార్టీలో కదనోత్సాహన్ని నింపుతున్నాయి. దానం నాగేందర్‌పై వేటు పడటమో..ఆయన రిజైన్ చేయడమో ఖాయం..ఖైరతాబాద్‌కు ఉప ఎన్నిక రావడం కూడా పక్కా అని.. బీఆర్ఎస్ బలంగా నమ్ముతోంది.అధికార కాంగ్రెస్ కూడా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై వేటు పడుతుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రస్టార్ క్యాంపెయినర్స్ లిస్ట్‌లో దానం నాగేందర్ పేరును చేర్చిందన్న టాక్ వినిపించింది. ఈ క్రమంలోనే ఖైరతాబాద్ బైఎలక్షన్ కోసం ఇప్పటి నుంచే సమాయత్తం అవుతోందట కారు పార్టీ. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఓటమితో తీవ్ర నిరాశతో ఉన్న బీఆర్ఎస్..ఖైరతాబాద్‌లో కచ్చితంగా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది. అందుకే ఇప్పటినుంచే బలమైన అభ్యర్థి కోసం వేట మొదలుపెట్టింది గులాబీ పార్టీజూబ్లీహిల్స్‌లో పీజేఆర్ బ్రాండ్‌ను తెర మీదకు తెచ్చి..అంతో ఇంతో మైలేజ్ పొందే స్కెచ్ వేసింది బీఆర్ఎస్. ఖైరతాబాద్ పీజేఆర్‌కు కంచుకోటగా ఉండేది. ఆయన ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే చనిపోయారు. ఖైరతాబాద్‌లో పీజేఆర్ అభిమానులు బాగానే ఉన్నారు. అందుకే పీజేఆర్ పేరుతో ఖైరతాబాద్ ఉప ఎన్నిక బరిలోకి దిగే స్కెచ్ వేస్తోందట. పీజేఆర్ వారసులైన విష్ణువర్ధన్‌రెడ్డి, విజయారెడ్డిలలో ఎవరినో ఒకరిని ఖైరతాబాద్ నుంచి పోటీ చేయించే యోచనలో ఉందట బీఆర్ఎస్.




పీజేఆర్ కూతురు విజయారెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఆమెను పార్టీలోకి ఆహ్వానించి టికెట్ ఇస్తే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని కారు పార్టీ లెక్కలు వేసుకుంటుందట. తండ్రి పీజేఆర్ మరణాంతరం రాజకీయాల్లోకి వచ్చి 2009లో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు విజయారెడ్డి. ఆ తర్వాత 2014లో ఖైరతాబాద్ నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోగా..2014 ఆగస్ట్‌లో బీఆర్ఎస్‌లో చేరారు.ఇక 2016, 2019లో రెండుసార్లు ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా గెలిచింది. 2018లో ఆమె బీఆర్ఎస్ ఖైరతాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఆశించినా దక్కలేదు. 2022 జూన్‌లో కారు దిగి హస్తం గూటికి చేరిన విజయారెడ్డి..గత ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసే ఓడిపోయారు. ఆ తర్వాత బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పుడు పారీ ఫిరాయింపు కేసులో వేటు పడినా, అంతకంటే ముందే ఆయన రాజీనామా చేసినా..కాంగ్రెస్ నుంచి మళ్లీ దానమే పోటీ చేసే అవకాశాలున్నాయి. అందుకే విజయారెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించి..పీజేఆర్ బ్రాండ్‌తో మైలేజ్ పొందే స్కెచ్ వేస్తోందట గులాబీ పార్టీ.ఒకవేళ విజయారెడ్డి కాంగ్రెస్‌ను వీడి రాకపోతే పీజేఆర్ తనయుడు, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి రంగంలోకి దించాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. తండ్రి మరణానంతరం రెండుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన విష్ణు..ఆ తర్వాత 2014, 2018లో రెండుసార్లు ఓడిపోయారు. 2023లో కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో బీఆర్ఎస్‌లో చేరారు. మొన్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విష్ణు టికెట్ ఆశించినా..మాగంటి గోపీనాథ్ భార్య సునీతనే బరిలోకి దించారు గులాబీ బాస్. ఇప్పుడు ఖైరతాబాద్ ఉప ఎన్నిక వస్తే విష్ణును పోటీ చేయించే ఆలోచనలో బీఆర్ఎస్ ఉన్నట్లు తెలుస్తోంది.పీజేఆర్ తనయుడిగా ఆయనకున్న ఫాలోయింగ్‌ను దృష్టిలో పెట్టుకుని..ఖైరతాబాద్‌లో దానం నాగేందర్‌కు గట్టి పోటీ ఇస్తాడని భావిస్తోందట కారు పార్టీ. ఖైరతాబాద్ బైఎలక్షన్ వస్తే అక్క విజయారెడ్డి..తమ్ముడు విష్ణువర్ధన్‌రెడ్డిలలో కారు స్టీరింగ్ తిప్పేదెవరనేది ఆసక్తి రేపుతోంది. ఇదే సమయంలో మరో ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై కూడా వేటు పడుతుందన్న చర్చ జరుగుతోంది. ఇదే గనుక జరిగి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి అధికార కాంగ్రెస్ నుంచి తిరిగి కడియం పోటీ చేయనుండగా..బీఆర్ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను రంగంలోకి దింపాలని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే అప్పుడే రాజయ్య బీఆర్ఎస్ నుంచి ప్రచారం కూడా మొదలుపెట్టినట్లు తెలుస్తోంది

## ఏ క్షణమైనా ఎన్నికల నోటిఫికేషన్



**హైదరాబాద్, నవంబర్ 20 (వాయిస్‌టుడే)**

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సన్నాహాలు ప్రారంభించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం గ్రామీణ ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల సవరణకు ప్రత్యేక కార్యాచరణ ప్రకటించింది. ఈ కార్యాచరణ నవంబర్ 20 నుంచి 23 వరకు నాలుగు రోజుల పాటు జరిగేలా షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈలోపుల ఓటర్ల జాబితాల్లో లోపాలను సరిచేసి, కొత్త ఓటర్లను చేర్చి .. పారదర్శకమైన ఓటర్ల జాబితాను రెడీ చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపింది. ఈ ప్రకటనతో పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ రెండో వారంలో నిర్వహించడానికి ప్రక్రియ ప్రారంభించినట్లయింది. ఈసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, గ్రామ పంచాయతీల్లో ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియ నవంబర్ 20న ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాలు, తప్పులు సరిదిద్దడం వంటివి చేస్తారు. ఇరవయ్యో తేదీన ఓటర్లు తమ గ్రామ పంచాయతీ కార్యాలయాలు, బూత్ లెవల్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్త ఓటర్లు 18 ఏళ్లు పూర్తి చేసినవారు, పేరు తప్పులు, అడ్రస్ మార్పులు, మరణించినవారి పేర్ల తొలగింపు వంటి అంశాలపై దరఖాస్తులు చేసుకోవచ్చు. ఓటర్ల జాబితా అభ్యంతరాలు పరిష్కరణ ఇరవై రెండోతేదీన ఉంటుంది. ఈ రోజు బూత్‌లెవల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది దరఖాస్తులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. అర్హత తనిఖీలు, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఈ దశలో జరుగుతాయి. నవంబర్ 23న చివరి ఓటర్ల జాబితా ప్రచురణ, పోలింగ్ స్టేషన్లు ధృవీకరణ ఉంటుంది. సవరించిన ఓటర్ల జాబితాలు

(మిగతా 2వ పేజీలో)

## కాంగ్రెస్ లోకల్ కసరత్తు


**హైదరాబాద్, నవంబర్ 20 (వాయిస్‌టుడే )**



లోకల్ పోరుకు ముందు తెలంగాణలో సరికొత్త రాజకీయం. అసలే నువ్వానేనా అన్నట్లుగా నడుస్తోన్న పొలిటికల్ ఫైట్‌లో.. అప్పర్ హ్యాండ్ కోసం అటు కాంగ్రెస్..ఇటు బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. పత్తి కొనుగోళ్ల కోసం సీసీఐ పెట్టిన రూల్స్‌లో రైతులు అవస్థలు పడుతున్నారని ఎక్స్‌పోజ్ చేస్తోంది బీఆర్ఎస్. గతంలోనూ స్థానిక ఎన్నికలకు సిద్ధమైన టైమ్‌లోనే యూరియా కొరత సర్కార్‌ను రోడ్డుకు ఈడ్చింది. ఇప్పుడు కాటన్ పాలిటిక్స్‌కు అధికార పార్టీని కలవరపెడుతున్నాయి. జూబ్లీహిల్స్ బైఎలక్షన్ హడావుడి అయిపోయింది. ఇక ఇప్పుడు రూరల్ తెలంగాణ మీద ఫోకస్ పెట్టింది బీఆర్ఎస్. అసలే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. పైగా రైతుల సమస్యలు హైలెట్ చేస్తేనే తమకు ప్రజాదరణ దక్కుతుందని లెక్కలు వేసుకుంటోంది కారు పార్టీ. ఈ క్రమంలోనే ఆదిలాబాద్‌లో కేటీఆర్, వరంగల్‌లో హరీశ్‌రావు పత్తి రైతులను కలిసి వాళ్లు ఎదుర్కొంటున్న అవస్థలను తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలోనే పత్తి కొనుగోళ్ల అంశం పెద్ద దుమారమే రేపుతోంది. సీసీఐ.. పెడుతున్న కొర్రీలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తమ గొంతు కలుపుతోంది.సరిగ్గా స్థానిక ఎన్నికలకు ముందు పత్తి కొనుగోళ్ల అంశం తెరమీదకు రావడంతో అధికార కాంగ్రెస్ ఆందోళన చెందుతోందట. గతంలోనూ

(మిగతా 2వ పేజీలో)

## బీజేపీలో జూబ్లీయుద్ధం



హైదరాబాద్, నవంబర్ 20 : తెలంగాణ బీజేపీలో మరో వివాదం నెలకొంది. అగ్రనేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. మతతత్వం తెలంగాణలో చెల్లుబాటు కాదని ఈటల రాజేందర్ అంటే బరాబర్ హిందుత్వ అజెండాతోనే ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తామంటూ బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ఎప్పటి నుంచో పార్టీలో ప్రాధాన్యత దొరకడం లేదని భావిస్తున్న ఈటల సమయం వచ్చినప్పుడల్లా రాష్ట్రంలోని అగ్రనేతలపై గరం అవుతున్నారు. ఇప్పుడు ఈ ఇద్దరి నేతల మధ్య నెలకొన్న మాటల యుద్ధం ఏ తీరానికి చేరుతుందో అన్న చర్చ మొదలైంది.జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీలో కకాపుట్టిస్తోంది. ఇందులో కేవలం మతతత్వ అజెండాతో వెళ్లడం వల్ల తీవ్రనష్టం వట్టిల్లిందని డిపాజిట్ కూడా రాకుండా పోయిందని ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ లాంటివాళ్లు దీన్ని కేవలం ఒక మతానికి పరిమితమై ప్రసంగం చేయడంతో దెబ్బకొట్టిందని కూడా చెప్పుకొచ్చారు. ఎన్నికల ప్రచారంలో రోడ్లు బాగు చేస్తామనో, ఈ అభివృద్ధి పథకాన్ని తీసుకొస్తామనో చెప్పాలి కానీ కులం,మతం పేరుతో చేసే రాజకీయం ఎల్లకాలం నడవదని చెప్పుకొచ్చారు. డైరెక్ట్‌గా బండి సంజయ్ పేరు చెప్పకపోయినా ఆయన ప్రసంగాలకు ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు.దీనికి బండి సంజయ్ కరీంనగర్‌లో కౌంటర్ ఇచ్చారు. ఎవరు ఏం అనుకున్నా సరే బీజేపీ మతతత్వ పార్టీయేనని బండి స్పష్టం చేశారు. కేంద్రంలో మూడు సార్లు అధికారం చేపట్టింది కేవలం హిందూ ఓట్లతోనేనని ఇకపై కూడా వారి వల్లే అధికారం చేపడతామని అన్నారు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయినా తమ నినాదం మాత్రం మారబోదని చెప్పుకొచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా ఇదే నినాదంతో వెళ్తామని స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా హిందుత్వ నినాదంతోనే ఎన్నికలు చేస్తామని అధికారంలోకి

(మిగతా 2వ పేజీలో)

## చిక్కుల్లో కేటీఆర్



హైదరాబాద్, నవంబర్ 20 : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో పెద్ద షాక్ తగిలింది. హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా E రేసు కేసులో అవినీతి ఆరోపణలపై కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్ చేయడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఏసీబీ ఈ కేసులో కేటీఆర్‌ను A1గా చూపిస్తూ త్వరలోనే చార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసు దర్యాప్తు 2024 డిసెంబర్‌లో ప్రారంభమైంది. కేటీఆర్ ఇప్పటికే నాలుగుసార్లు విచారణను ఎదుర్కొన్నారు. హైదరాబాద్‌లో 2023లో జరిగిన ఫార్ములా %జు% ఎలక్ట్రిక్ కార్ రేసు ఈవెంట్‌కు సంబంధించిన అవినీతి ఆరోపణలే కేటీఆర్‌పై కేసు పునాది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ ఈ ఈవెంట్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడానికి కాంట్రాక్టులు ఒకే కంపెనీకి ఇచ్చినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ కంపెనీ తరఫున బీఆర్ఎస్ పార్టీకి 50 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చారని, ఇది 'క్విడ్ ప్రోకో'రూపంలో ఉందని ఏసీబీఅభిప్రాయపడింది. ?600 కోట్లకు అవినీతి జరిగి ఉండొచ్చని అంచనా. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎమ్‌డీఏ) అధికారులపై కడా అవినీతి ఆరోపణలు వచ్చాయి. ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో కేటీఆర్‌ను ప్రధాన నిందితుడుగా చూపించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడిగా, %ఖ%, పరిశ్రమల మంత్రిగా ఉండగా కాంట్రాక్టులు ఆమోదంలో కీలక పాత్ర పోషించారని అభియోగం. ఈ కేసులో సీనియర్ %ఖూా% అధికారి అర్వింద్ కుమార్ (%ూా%2), హెచ్ఎమ్‌డీఏ చీఫ్ సర్ఫరాజ్ అహ్మద్ (%ూా%3) కూడా నిందితుల జాబితాలో ఉన్నారు. కాంట్రాక్టులు అక్రమంగా ఇవ్వడం, అధికార దుర్వినియోగం, రాష్ట్రానికి నష్టం కలిగించడం వంటి ఆరోపణలతో 2024 డిసెంబర్ 18న ఏసీబీ కేసును నమోదు చేసింది. ఏసీబీ దర్యాప్తు 2024 చివరి నుంచి జరుగుతోంది. కేటీఆర్‌ను నాలుగుసార్లు (ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మేలో) విచారించారు. ప్రతి సారి 8-10 గంటల పాటు విచారణ సాగింది. దర్యాప్తులో ఎలక్టోరల్ బాండ్ల ట్రాన్సాక్షన్లు, కాంట్రాక్టు డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ రికార్డులు పరిశీలించారు. కేటీఆర్ ఇదంతా రాజకీయ కుట్ర అని ఇదో లొట్టపీసు కేసు అని కొట్టిపారేస్తూ వచ్చారు. దమ్ముంటే అరెస్టు చేయాలనికూడా ప్రభుత్వానికి సవాల్ చేశారు.

### గవర్నర్ అనుమతి ఎందుకు అవసరం

కేసు విచారణలో భాగంగా 2025 సెప్టెంబర్ 9న ఏసీబీ తన ఫైనల్ రిపోర్ట్‌ను ప్రభుత్వానికి సమర్పించింది. దీనిలో కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్ చేయడానికి గవర్నర్ అనుమతి కోరింది. 2025 సెప్టెంబర్‌లో ఏసీబీ గవర్నర్‌కు అనుమతి కోరిన తర్వాత, ఇన్ని రోజులకు ఆయన ఆమోదం తెలిపారు. పీసీ యాక్ట్ ప్రకారం ప్రకారం గవర్నర్ అనుమతి లేకుండా మాజీ మంత్రులపై అవినీతి కేసులు నమోదు చేయడానికి వీలు లేదు. ఈ కేసుపై త్వరలో కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తారు. విచారణ ప్రారంభమవుతుందని ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. తర్వాత ఆయన్ని మరింత లోతుగా విచారించేందుకు అవకాశం లభించనుంది. వీలైతే అరెస్టు కూడా చేసే అధికారం దర్యాప్తు బృందానికి ఉంటుంది. ఈకేసులోనే ఏసీబీ వెలుగులోకి తీసుకొచ్చిన వివరాలతో ఈడీ కూడా

(మిగతా 2వ పేజీలో)

## జగన్ అలా వచ్చారు.. వెళ్లారు

**హైదరాబాద్, నవంబర్ 20 (వాయిస్‌టుడే)**



ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసులో వైసీపీ అధినేత జగన్ హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. కోర్టు ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత జగన్ తొలుత వెయిటింగ్ గదిలోకి వెళ్లారు. విచారణ ప్రారంభం కాగానే, కోర్టు సిబ్బంది 'ఏ1 వైఎస్ జగన్మోహన్ రెడ్డి' అని పిలిచారు. వెంటనే ఆయన కోర్టు హాల్లోకి ప్రవేశించి, న్యాయమూర్తికి నమస్కరించారు. అనంతరం, న్యాయమూర్తి సూచన మేరకు హాజరు పట్టికలో సంతకం చేశారు. ఈ ప్రక్రియ ముగిసిన వెంటనే జగన్‌ను కోర్టు నుంచి వెళ్లేందుకు జడ్జి అనుమతించారు. విచారణ సందర్భంగా జగన్ ను జడ్జి ఎలాంటి ప్రశ్నలు అడగలేదు. కేవలం ఆయన హాజరును మాత్రమే జడ్జి పరిగణనలోకి తీసుకుని, సంతకం చేయించుకుని పంపించి వేశారు. రాబోయే రోజుల్లో పిటిషన్లపై విచారణ జరగనుంది.ఈ కేసులో జగన్ తదుపరి విచారణకు ఎప్పుడు హాజరు కావాలనే అంశంపై న్యాయస్థానం త్వరలో నిర్ణయం తీసుకోనుంది. మరోవైపు, కోర్టు నుంచి బయటకు వచ్చిన జగన్, నేరుగా హైదరాబాద్‌లోని తన నివాసమైన లోటస్ పాండ్‌కు వెళ్లారు. లోటస్ పాండ్ వద్దకు అప్పటికే

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
శుక్రవారం, నవంబరు 21, 2025

# కాంగ్రెస్ లోకల్ కసరత్తు



కాంగ్రెస్ సర్కార్ లోకల్ బాడీ ఎన్నికలకు రెడీ అయిన టైమ్‌లోనే..యూరియా కష్టాలు అధికార పార్టీని కలవరపెట్టాయి. బస్తా యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయడం..అప్పటికి ఇప్పటికి తేడాను పోలుస్తూ బీఆర్ఎస్ అటాక్ చేసింది. దీంతో స్థానిక ఎన్నికలు పెడితే ఓడిపోవడం ఖాయమని ఎమ్మెల్యేలు తెగేసి చెప్పేయడంతో కాంగ్రెస్ సర్కార్ బ్యాక్ స్టెప్ వేసిందన్న టాక్ ఉంది.ఇప్పుడు మళ్లీ స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్న వేళ పత్తి కొనుగోళ్ల ఇష్యూ చర్చకు దారి తీస్తోంది. ఇది కూడా రైతులకు ముడిపడిన అంశం. పైగా గ్రామీణ తెలంగాణలో ప్రభావం చూపిస్తుంది కూడా. అందుకే పత్తి కొనుగోళ్ల అంశాన్ని బీఆర్ఎస్ హైలెట్ చే స్తోందన్న చర్చ మొదలైంది. ఇదే అధికార పార్టీని కలవరపెడు తోందట. అయితే అప్పుడు యూరియా అయినా..ఇప్పుడు పత్తి కొనుగోళ్లు అయినా రెండూ కేంద్ర పరిధిలోనివే. యూరియా పూర్తిగా కేంద్రం నుంచి రావాల్సి ఉన్నా..అడ్వాన్స్‌గా యూరియా తెప్పించుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్ అయిందన్న విమర్శలు వచ్చాయి. ఇప్పుడు పత్తి కొనుగోళ్లు కూడా కేంద్రం పరిధిలోని సీసీఐ పర్యవేక్షణలో కొనసాగుతోంది.సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధనలే తెలంగాణ రైతంగానికి శాపంగా మారాయంటున్నారు. అయితే నిబంధనలు పెట్టింది సీసీఐ అయినప్పటికీ..రాష్ట్ర వ్యవసాయ శాఖ ముందుగానే మేల్కొని ఉంటే ఈ ఇబ్బందులు వచ్చేవి కావంటోంది బీఆర్ఎస్. తమ హయాంలో రైతులకు చిన్న ఇబ్బంది రాకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెబుతోంది. తేమ శాతం, ఫింగర్ ప్రింట్ విధానం అంటూ రైతులను ఇబ్బంది పెడుతున్నారని దుమ్మెత్తిపోస్తోంది అపోజిషన్. తేమ శాతం, సీసీఐ నిబంధనలను సడలించే వరకు పోరాడుతామంటోంది బీఆర్ఎస్.అయితే అన్ని పార్టీల కంటే కారు పార్టీ పత్తి రైతుల అంశాలను హైలెట్ చేస్తోంది. అది కూడా లోకల్ బాడీ ఎన్నికలకు ముందు. రాబోయే రోజుల్లో ఎక్కడికక్కడ ధర్నాలు, రాస్తారోకోలకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే అధికార కాంగ్రెస్‌కు గుబులు పుట్టిస్తోంది. అటోఇటో జూబ్లీహిల్స్‌లో అయితే మంచి మెజార్టీతో గెలిచాం కానీ..స్థానిక ఎన్నికల్లో సత్తా చాటకపోతే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పుట్టి మునుగుతుందని టెన్షన్ పడుతోందట అధికార పార్టీ.తెలంగాణలో ఈసారి 45.32 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైందని లెక్కలు చెబుతున్నాయి. 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చిందట. సీసీఐ కొత్త నిబంధనలే ఇప్పుడు పత్తి కొనుగోళ్ల పంచాయితీకి కారణమవుతున్నాయి. పత్తి కొనుగోలు చేసే జిన్నింగ్ మిల్లులకు గ్రేడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది సీసీఐ. ఎల్-1, ఎల్-2 ఎల్-3 విధానాన్ని తీసుకురావడంతో..కొత్త తలనొప్పులు వచ్చాయి.తెలంగాణలో ఎకరాకు 10 నుంచి 14 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వస్తుంది. కానీ ఎకరాకు 7 క్వింటాళ్లు మాత్రమే తీసుకుంటామని షరతులు పెట్టింది సీసీఐ. జిన్నింగ్ మిల్లులు 325 ఉంటే..కొనుగోళ్లు చేసేందుకు 256 మిల్లులకు మాత్రమే పర్మిషన్ ఇచ్చింది. దీంతో సీజన్ ప్రారంభమై నెల రోజులైనా..ఇప్పటివరకు లక్ష క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారు. చాలా మిల్లుల దగ్గర కొనుగోలు ప్రారంభం కాకపోవడంతో రైతులు ఆందోళన బాట పడుతున్నారు. అన్నదాతలకు తోడుగా ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా రోడ్డెక్కుతోంది. ఇదే ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. లోకల్ పోరుకు ముందు కాటన్ పాలిటిక్స్ ఎలా ఎఫెక్ట్ చూపిస్తాయో చూడాలి.

# చిక్కుల్లో కేటీఆర్

ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు ఆ కేసు దర్యాప్తులో ఏం జరగొచ్చనే ఉత్కంఠ కూడా నెలకొంది. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీకి రాష్ట్ర గవర్నర్ అనుమతి ఇవ్వడంపై ఆయన సోదరి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆమె తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇతరులపై కేసులు పెట్టడం తప్ప బీజేపీకి మరో పని లేదని ఆమె ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ వైఫల్యం కారణంగా బస్తీల్లో ప్రజల ముఖం చూసే ధైర్యం కూడా కాంగ్రెస్ నేతలకు లేదని విమర్శించారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రతిపక్ష నేతలపై కుట్రపూరితంగా కేసులు పెడుతున్నారని ఆమె మండిపడ్డారు.దేశంలో ప్రస్తుతం కుట్రపూరిత రాజకీయాలు నడుస్తున్నాయని, అందుకు తెలంగాణలోనే అనేక ఉదాహరణలు ఉన్నాయని కవిత అన్నారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, దేశంలో చట్టం, న్యాయం ఉన్నాయని గుర్తుచేశారు. ఈ రాజకీయ కుట్రలను ప్రజలు తిప్పికొడతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తాము నంబర్ వన్ అయితే, మిగతా వాళ్లంతా 2, 3, 4 స్థానాల్లోనే ఉంటారని ఆమె వ్యాఖ్యానించారు.

**ఇప్పుడేం చేస్తారు...**

ఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతిచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ ఏమి చెబుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఇప్పుడు ముఖ్యమంత్రి ఏమి చేస్తారో చూడాలని అన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని నిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారని ఆయన గుర్తు చేశారు. ఇన్నాళ్లూ గవర్నర్ అనుమతి ఇవ్వవద్దనే ముఖ్యమంత్రి కోరుకున్నారని వ్యాఖ్యానించారు. అవినీతిపరుల ఆస్తులను జప్తు చేస్తామని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని, ఇప్పుడు గవర్నర్ అనుమతి ఇచ్చినందున ఆ దిశగా ఏమైనా చర్యలు తీసుకుంటారా అని ఆయన ప్రశ్నించారు.మావోయిస్టుల అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. అర్బన్ నక్సలైట్లు చిన్నపిల్లలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని అమాయక యువత అర్థం చేసుకోవాలని సూచించారు

# చట్ట ప్రకారమే ఈ-కార్ రేసింగ్ కేసులో ముందుకేల్తాం

### సిఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీద కక్ష సాధించాలన్న ఆలోచన లేదు :మహేష్ గౌడ్



హైదరాబాద్ నవంబర్ 20 : బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు ఉన్న సంబంధాలు అందరికీ తెలుసు అని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడం వల్ల కెటిఆర్ పై చట్టం ప్రకారం చర్యలు చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కక్ష సాధింపు ఉంటే ప్రభుత్వం వచ్చిన వెంటనే అరెస్టు చేసేవాళ్లమని, చట్ట ప్రకారమే ఈ-కార్ రేసింగ్ కేసులో ముందుకెళ్తామని మహేష్ గౌడ్ తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డికి ఎవరి మీద కక్ష సాధించాలన్న ఆలోచన లేదని అన్నారు. కాళేశ్వరంపై సిబిఐ ఎందుకు విచారణ చేయడం లేదో బండి సంజయ్ చెప్పాలి? అని మహేష్ కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పోదని, కక్షసాధిస్తే మాజీ సిఎం కెసిఆర్, కెటిఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, మాజీ మంత్రి హరీష్ రావు ఇప్పటికే జైల్లో ఉండేవారని అన్నారు. ప్రజల సొమ్ము ఎవరు తిన్నా శిక్ష అనుభవించాల్సిందేనని, ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం ఉంటే 6 నెలల ముందే గవర్నర్ అనుమతి వచ్చేదని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఓటమితో బిజెపికి దిమ్మతిరిగే గవర్నర్ అనుమతి ఇచ్చిందని, బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ చిత్తశుద్ధితోనే ఉందని స్పష్టంగా చేశారు. కేంద్ర ప్రభుత్వానికి అవకాశం ఉన్నా.. బిసి రిజర్వేషన్లు ఇవ్వడం లేదని విమర్శించారు. చట్టంపై అవగాహన లేకుండా బండిసంజయ్ మాట్లాడుతున్నారని మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు.

# దేశ వ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ అంశంపై నిర్ణయం తీసుకుంటాం

### కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి

హైదరాబాద్ నవంబర్ 20 : దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరానికి వచ్చిన కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి గురువారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలకు సన్నబియ్యం పంపిణీ అంశంపై వివరించారు. ప్రజలు తినే బియ్యం సరఫరా చేసినప్పుడే ఆ సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని అన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్నట్టుగా దేశ వ్యాప్తంగా వినియోగదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే అంశాన్ని కేంద్రం పరిశీలించాలని సెంట్రల్ మినిస్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో అవసరమైతే సమగ్రంగా అధ్యయనం చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. పూర్తి స్థాయి అధ్యయనం జరిపిన తరువాత దేశ వ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అర్బన్ నక్సలైట్లు కోట్లు సంపాదిస్తున్నారు: బండి

హైదరాబాద్ నవంబర్ 20 : అర్బన్ నక్సలైట్లు చిన్న పిల్లలు తుపాకులు పట్టుకొని అడవులకు వెళ్లమని రెచ్చగొడుతున్నారని బిజెపి కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. అర్బన్ నక్సలైట్లు పట్టణాల్లో ఎసి గదుల్లో కూర్చుని ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ కోట్లు సంపాదిస్తున్నారని, అర్బన్ నక్సలైట్లు తమ మాటలతో యువతను, మిగతా వారిని లొంగిపోవాలని చెప్పకుండా రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధిని అడవుల్లో ఉన్నవారు కూడా గ్రహించారని, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రాసిక్యూషన్ కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అనుమతిపై ఇప్పుడు కాంగ్రెస్ ఏం చెప్తుందని బండి ప్రశ్నించారు. బిఆర్ఎస్, బిజెపి ఒకటే అని విమర్శించిన సిఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు ఏం మాట్లాడతారని, ఇన్నాళ్లు గవర్నర్ అనుమతి ఇవ్వొద్దనే సిఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని ధ్వజమెత్తారు. గవర్నర్ అనుమతి ఇచ్చారు కదా అని ఇప్పుడు సిఎం ఏం చేస్తారో చూడాలని అన్నారు. అవినీతిపరుల ఆస్తుల జప్తు చేస్తానని గతంలో రేవంత్ రెడ్డి అన్నారని బండిసంజయ్ పేర్కొన్నారు

# ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోంది

### బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



హైదరాబాద్ నవంబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాజకీయకక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట అని అన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కెటిఆర్ ను ఎసిబి విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడంపై హరీశ్ రావు స్పందించారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సిఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కెటిఆర్ అక్రమ కేసులు పెట్టారని, స్థానిక ఎన్నికల్లో రాజకీయలబ్ది కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. కెటిఆర్ కు బిఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని హరీశ్ రావు పేర్కొన్నారు.

# కేటీఆర్ పై విచారణకు గవర్నర్ అనుమతి

### ::: బీజేపీ, కాంగ్రెస్‌పై కవిత ఫైర్



హైదరాబాద్ : ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌పై చార్జిషీట్‌కు గవర్నర్ అనుమతి ఈ అంశంపై స్పందించిన ఎమ్మెల్సీ కవిత. కేసులు పెట్టడం తప్ప బీజేపీకి మరో పనిలేదని విమర్శ, సంక్షేమ పథకాలు అమలు చేయలేకే కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని మండి పాటు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచా రించేందుకు ఏసీబీకి రాష్ట్ర గవర్నర్ అనుమతి ఇవ్వడంపై ఆయన సోదరి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై ఆమె తీవ్ర స్థాయిలో విమ ర్శలు చేశారు. ఇతరుల పై కేసులు పెట్టడం తప్ప బీజేపీకి మరో పని లేదని ఆమె ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఈ వైఫల్యం కారణంగా బస్తీల్లో ప్రజల ముఖం చూసే ధైర్యం కూడా కాంగ్రెస్ నేతలకు లేదని విమర్శించారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రతిపక్ష నేతలపై కుట్రపూ రితంగా కేసులు పెడుతున్నారని ఆమె మండిపడ్డారు. దేశంలో ప్రస్తుతం కుట్రపూరిత రాజకీయాలు నడుస్తున్నాయని, అందుకు తెలంగాణలోనే అనేక ఉదాహరణలు ఉన్నాయని కవిత అన్నారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, దేశంలో చట్టం, న్యాయం ఉన్నాయని గుర్తుచేశారు. ఈ రాజకీయ కుట్రలను ప్రజలు తిప్పికొడతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తాము నంబర్ వన్ అయితే, మిగతా వాళ్లంతా 2, 3, 4 స్థానాల్లోనే ఉంటారని ఆమె వ్యాఖ్యానించారు.

# అనిల్ అంబానీ ఆస్తులు1400 కోట్లు సీజ్

హైదరాబాద్, నవంబర్ 20 : కేంద్ర దర్యాప్తు సంస్థ ED (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) అనిల్ అంబానీకి చెందిన ADAG గ్రూప్ కంపెనీలపై పెద్ద చర్యలు తీసుకుంది. కొత్త తాత్కాలిక అటాచ్‌మెంట్ ఆర్డర్ కింద దాదాపు 1400 కోట్ల రూపాయల విలువైన స్థిర ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. దీనితో పాటు, ED ఇప్పటి వరకు ADAG గ్రూప్‌కు చెందిన మొత్తం 9000 కోట్ల రూపాయల ఆస్తులను అటాచ్ చేసింది. స్వాధీనం చేసుకున్న ఈ ఆస్తులు నవీ ముంబై, చెన్నై, పూణే, భువనేశ్వర్‌లో ఉన్నాయి. ఈ చర్య మనీ లాండరింగ్‌కు సంబంధించిన దర్యాప్తులో భాగం. దర్యాప్తు కొనసాగుతోందని, అవసరమైతే మరిన్ని ఆస్తులను అటాచ్ చేయవచ్చని ED తెలిపింది. ED గతంలో కూడా ఇదే దర్యాప్తులో భాగంగా 7500 కోట్ల రూపాయల ఆస్తులను అటాచ్ చేసింది, ఇది అంబానీ గ్రూప్ కంపెనీలకు సంబంధించిన ఆర్థిక అవకతవకలపై ఆధారపడి ఉంది. దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. %జుణ% ఆస్తుల స్వభావం, దర్యాప్తు పరిధిలోకి వచ్చే లావాదేవీలతో వాటి సంబంధం గురించి మరిన్ని వివరాలను విడుదల చేస్తుందని భావిస్తున్నారు.ఆగస్టులో ఈ ఏజెన్సీ చివరిసారిగా అంబానీని ప్రశ్నించింది. ED దర్యాప్తు జైపూర్-రింగాస్ హైవే ప్రాజెక్టుకు సంబంధించినది, దీని కోసం 2010లో రిలయన్స్ ఇన్‌ఫ్రాకు కాంట్రాక్ట్ లభించింది. ఈ ప్రాజెక్టు నుంచి 40 కోట్లు (సుమారు $1.2 బిలియన్లు) సూరత్‌లోని షెల్ కంపెనీల ద్వారా విదేశాలకు బదిలీ అయ్యాయని ఏజెన్సీ ఆరోపించింది. ఇది ?600 కోట్లకు పైగా (సుమారు $1.2 బిలియన్లు) ఉన్న పెద్ద అంతర్జాతీయ హవాలా నెట్‌వర్క్‌లో భాగం కావచ్చు. ఇంతకుముందు, CBI అనిల్ అంబానీ, RCOM, ఇతరులపై మోసం, కుట్ర, అవినీతి ఆరోపిస్తూ FIR దాఖలు చేసింది. 2010, 2012 మధ్య భారతీయ, విదేశీ బ్యాంకుల నుంచి మొత్తం 40,000 కోట్లకుపైగా రుణాలు తీసుకున్నట్లు నివేదించింది. ఈ డబ్బు బదిలీ అయిన ఐదు ఖాతాలను బ్యాంకులు మోసపూరితమైనవిగా ప్రకటించాయి.

# ఏ క్షణమైనా ఎన్నికల నోటిఫికేషన్

ప్రజలకు అందుబాటులో ఉంచుతారు. ఈ ప్రక్రియలో ఓటర్లు దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ వంటి డాక్యుమెంట్లు సమర్పించాలి. ఆన్‌లైన్‌లో కూడా (%ంజం.వఎఱ.ప్రశీజ.ఱఅ%) దరఖాస్తు చేసుకోవచ్చు. అధికారులు, "ఈ సవరణ ద్వారా 18-19 ఏళ్ల యువతను, మహిళలను మావట జాబితాల్లో చేర్చి, ఎన్నికల పారదర్శకతను పెంచుతాము" అని తెలిపారు. ఈ కార్యాచరణ రాష్ట్రవ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీల్లో జరుగుతుంది. సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించే అవకాశం ఉంది. ప్రతి దశ మధ్య గరిష్టంగా ఐదు రోజుల వ్యవధి ఉంటుంది. ఈ మేరకు, డిసెంబర్ రెండో వారం నుంచి నెలలో మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. ఎన్నికలు పార్టీ సింబుల్స్ లేకుండా (నాన్-పొలిటికల్) జరుగుతాయి, కానీ పార్టీలు తమ మద్దతును అభ్యర్థులకు అందించవచ్చు. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే 42 శాతం బీసీ కోటాను అమలు చేస్తామని ప్రకటించింది.

### బీజేపీలో జూబ్లీయుద్ధం

వస్తామన్నారు. ఈటల గతంలో గెలిచిన హుజూరాబాద్ నియోజకవర్గంలోనే బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మధ్య కాలంలో ఈటల రాజేందర్ చేస్తున్న కామెంట్స్ నేరుగా తెలంగాణలోని బీజేపీ నాయకులను టార్గెట్ చేస్తున్నట్టు ఉన్నాయి. ప్రయార్టీ తగ్గిస్తూ తొక్కేసే ప్రయత్నం చేస్తున్నారని ఈటల వర్గం భావిస్తోంది. తమకు అవకాశాలు రాకుండా కొందరు టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు. అందులో భాగంగానే చేతి వరకు వచ్చిన అధ్యక్షపదవి కూడా చేజారిందని అంటున్నారు. ఇప్పుడు పార్టీ పదవుల్లో కూడా ఈటల వర్గానికి ప్రాధాన్యత దక్కడం లేదని అసంతృప్తితో ఉన్నారు. ఇంతలో జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితంపై ఈటల చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. మరోవైపు ఈటల కామెంట్స్‌కు ఇన్ని రోజులు సైలెంట్‌గా ఉన్న నేతలు ఇప్పుడు కౌంటర్ ఇవ్వడం రాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి.

# జగన్ అలా వచ్చారు.. వెళ్లారు

పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు చేరుకున్నాయి. లోటస్ పాండ్ లోకి కేవలం కొద్ది మంది కీలక నేతలు మాత్రమే వెళ్లారు. ః

**ఎదురుపడ్డా సునీత**

హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టులో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించి ఆయన కుమార్తె డాక్టర్ సునీత, అక్రమాస్తుల కేసు విచారణ నిమిత్తం వైసీపీ అధినేత ఒకే సమయంలో కోర్టుకు హాజరయ్యారు. అయితే, కోర్టు ప్రాంగణంలో ఎదురుపడినప్పటికీ జగన్ తన సోదరి సునీతను పలకరించకుండానే వెళ్లిపోవడం గమనార్హం.వివరాల్లోకి వెళితే, వివేకా హత్య కేసులో సీబీఐ దర్యాప్తును కొనసాగించాలన్న పిటిషన్‌పై వాదనల కోసం సునీత కోర్టుకు వచ్చారు. అదే సమయంలో, తనపై ఉన్న అక్రమాస్తుల కేసు విచారణలో భాగంగా జగన్ కూడా అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో కోర్టులో సునీతను చూసినప్పటికీ, జగన్ ఆమెతో మాట్లాడకుండా, పలకరించకుండానే ముందుకు సాగిపోయారు.ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కీలక వ్యక్తులు, వేర్వేరు కేసుల నిమిత్తం ఒకేసారి కోర్టుకు రావడం, కనీసం పలకరించుకోకపోవడం అక్కడున్న వారిని ఆశ్చర్యపరిచింది. వివేకా హత్య కేసులో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, బాబాయ్ కుమార్తెను జగన్ పలకరించకపోవడం రాజకీయంగానూ చర్చనీయాంశంగా మారింది.

# ప్రజల కోసం పోరాడింది,పోరాడేది సిపిఐ పార్టీనే..

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ.

కుత్బుల్లాపూర్ నవంబర్ 20( వాయిస్ టుడే): భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బస్సు ప్రచార జాత నేడు వివిధ జిల్లాలను ముగించుకొని జగద్గిరిగుట్ట గిరి నగర్ షాపూర్ నగర్ కి రావడం జరిగింది. ఈ జాతకు భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ ఏవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలివుల్ల ఖాద్రి ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఉప్పలయ్య రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి డీజే నరేంద్ర ప్రసాద్ లు పాల్గొనగా సిపిఐ పార్టీ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి జగద్గిరిగుట్ట గిరి నగర్ షాపూర్ నగర్లలో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి సందర్భంలో దేశవ్యాప్తంగా శుద్ధ జయంతి ఉత్సవాలను నిర్వహించుకుని ఖమ్మంలో లక్షలాదిమంది ప్రజలతో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆ బహిరంగ సభను జయప్రదం చేయడానికి కోసం రాష్ట్రవ్యాప్తంగా జాతాలను నిర్వహిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పోరాటాలను ప్రజలకు తెలియజేస్తూ కమ్యూనిస్టు పార్టీ నిర్వహించినటువంటి సాయుధ పోరాటం దానివల్ల 3000 గ్రామాలను విముక్తి చేయడం 10 లక్షల ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉన్నదని అన్నారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో భూ పోరాటాలు నిర్వహించి వందలాది ఎకరాలను లక్షలాదిమంది ప్రజలకు 60 గజాల భూములను ఇచ్చి ఇండ్లు స్థలాలు లేని వారికి ఇండ్ల స్థలాలను ఇప్పించినటువంటి చరిత్ర కేవలం కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని, అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తూ ప్రజా సమస్యలను తీర్చడంలో పెద్దన్న పాత్ర వహించుతూ నేటికీ 100 సంవత్సరాలుగా ప్రజల గుండెల్లో జీవిస్తూ ప్రజల సమస్యలను తీర్చేది కేవలం కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అందుకే ఈ దేశంలో కమ్యూనిజం ఏ ప్రత్యామ్నాయమని అన్నారు.



ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసుఫ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో గుబురు గుట్ట గిరి నగర్ మగ్దమ్ నగర్ భగత్ సింగ్ మార్క్ రావి నారాయణరెడ్డి నగర్ లెనిన్ నగర్ శ్రీనివాస్ నగర్ లాంటి అనేక కాలనీలను ఏర్పాటు చేసిన ఘనత స్థానిక సిపిఐ నాయకత్వానికి ఉందని అదేవిధంగా దుండిగల్ మండలంలో 600 ఎకరాలను రైతులకు పంచి కుత్బుల్లాపూర్ లో పేద ప్రజల కోసం పోరాటం చేసినటువంటి అసెంబ్లీ సీసాలు అయినటువంటి పార్టీ సిపిఐ పార్టీ అని అదేవిధంగా నేడు ప్రజలు కావలసినటువంటి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ హాస్పిటల్, జగద్గిరిగుట్టలో ఆర్టీసీ బస్ డిపో, బస్తి దావకాన, భవనిర్మాణ కార్మికులకు 250 గజాల స్థలం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారని కావున ప్రజలు దీన్ని గుర్తించి రాబోవు రోజుల్లో సిపిఐ నీ ఆదరించాలని కోరారు.

ఈ కార్యక్రమాలకు సిపిఐ మండల కార్యదర్శి అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావ్ ,శ్రీనివాస్, సీనియర్ నాయకులు యేసు రత్నం, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు నరసింహారెడ్డి, సదానంద్, సహదేవ రెడ్డి,వెంకటేష్, దుర్గయ్య, సీనియర్ జర్నలిస్టు డప్పు రామస్వామి,నరసయ్య ,వీరస్వామి, సామెల్, కీర్తి ,శ్రీనివాస్ ,చారి ,వెంకటాచారి, బాలరాజు , ఇమామ్, జార్జ్, బక్కరి మల్లేష్ కే శ్రీనివాస్ మహేందర్ కనకయ్య చంద్రకాంత్ అల్లాతో పాటు వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ జాతాకు సిపిఎం మండల కార్యదర్శి కే లక్ష్మణ్ నేతృత్వంలో సిపిఎం మరియు సిఐటి నాయకులు స్వాగతం పలికి శాలువలతో సత్కరించడం జరిగింది.



## నాయి బ్రాహ్మణుల పోరాటానికి అండగా ఉంటా

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ నవంబర్ 20(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి "విచ్చల విడిగా కార్పొరేట్ సెలూన్ల ఏర్పాటుతో ఉనికిని కోల్పోతున్న నాయి బ్రాహ్మణ కులవృత్తి" ని కాపాడాలంటూ అన్య కులస్తులు సెలూన్ల ఏర్పాటుతో సెలూన్ల నిర్వహణ కష్టంగా మారిన పరిస్థితితో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ....కులవృత్తుల పరిరక్షణలో నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, నాయి బ్రాహ్మణ సోదరులు సమస్యల పరిష్కారంలో ఐకమత్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడల వెంకటేశ్వర్లు నాయీ చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్.వెంకట్ నాయీ చైర్మన్ గడ్డం రవీందర్ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ నాయీ వర్కింగ్ ప్రెసిడెంట్ రవి నాయీ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి

### మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు




కుత్బుల్లాపూర్ నవంబర్ 20(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన 73,500/- రూపాయల విలువగల "సీఎం సహాయనిధి చెక్కులను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కు చెందిన ముగ్గురు -3 లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు పెద్దిరెడ్డి సుజాత, బాలాజీ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## హరిహర సుతుడు, ఆనంద చిత్తుడు అయ్యప్ప దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి



కుత్బుల్లాపూర్ నవంబర్20(వాయిస్ టుడే): నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బొర్రా చందు ముదిరాజ్ (గురు స్వామి )మాజీ కార్పొరేటర్ బొర్రా దేవి ఆధ్వర్యంలో బ్రహ్మ నాగార్జున ఆచార్యులు ( లాలు స్వామి) కరకములముచే నిర్వహించిన "శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ" ఆ హరిహర సుతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ ధర్మ శాస్త్ర దేవాలయ చైర్మన్ కొలన్ చంద్రశేఖర్ రెడ్డి, నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, ఆవుల పావని జగన్ యాదవ్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాలభైరవ దేవాలయంలో రజిత పరమేశ్వర రెడ్డి ప్రత్యేక పూజలు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ లోని లో కాలభైరవ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసిన ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కన్నయ పంతులు ఆధ్వర్యంలో కాలభైరవ ఆలయంలో గురువారం ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ పూజల ప్రభాకర్,ఈగ సంతోష్ స్వప్న ముదిరాజ్ ,వినోద్ రెడ్డి,బొమ్మల సుధాకర్,లింగంపల్లి రామకృష్ణ,రాజు,అలుగుల అనీల్ కుమార్ జనగాం రామకృష్ణ, కన్నమైన నరేష్ బజారు నవీన్ గౌడ్,బొడిగే మల్లేష్ కురుమ, అన్వార్ పాషా,మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు పార్టీ పరంగా కాదు.. చట్టపరంగా రిజర్వేషన్లు కల్పించాలి

### జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి



హైదరాబాద్, నవంబర్ 20: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పార్టీ పరంగా కాదు, చట్టపరంగానే న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం పలు బీసీ సంఘాల నాయకులతో గురువారం కాచిగూడలో ఆయన సమన్వయ చర్చలు నిర్వహించారు. అనంతరం దుండ్ర కుమారస్వామి మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు పార్టీ నిర్ణయాల మేరకు అమలు చేస్తామన్న ప్రభుత్వ వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేయాలని అన్నారు. మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలను పార్టీపరంగా రిజర్వేషన్లను ఇచ్చి ముందుకు తీసుకెళ్లాలనే సంకేతాలు రావడం బీసీ సమాజంలో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా కేంద్ర ప్రభుత్వం బీసీలను నిర్లక్ష్యం చేస్తూ మోసం చేస్తూనే ఉందని, కేంద్రాన్ని నమ్మే పరిస్థితి లేక బీసీలు కాంగ్రెస్ను నమ్ముకొన్నారని ఆయన గుర్తు చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో విద్య, ఉద్యోగాలు, స్తానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్లేషన్లు కల్పిస్తామన్న హామీల వల్లే కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీల ద్రోహిగా ముద్రపడినా, కాంగ్రెస్పై మాత్రం బీసీలకు ఇప్పటికీ నమ్మకం ఉందని, ఆ నమ్మకాన్ని ప్రభుత్వం వమ్ము చేయకుండా రిజర్వేషన్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు. లేని పోంలో బీసీల మద్దతు కాంగ్రెస్కు దక్కదని ఆయన స్పష్టం చేశారు. బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్తో తో పాటు ఇతర బీసీ మంత్రులు కూడా సీఎంకు తగిన సూచనలు చేసి రిజర్వేషన్లపై పునర్ఆచన చేయించే బాధ్యత వహించాలని అన్నారు. కార్యక్రమంలో బీసీ నేతలు పల్లపోతు భవవాన్ దాస్, రమణ, రాజారావు, బీసీ మహిళా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## పోటీ పరీక్షల 'తెలంగాణ జాగ్రఫీ బుక్' ఆవిష్కరణ

హైదరాబాద్, నవంబర్ 20: విద్యానగర్ లోని జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సంబందించిన పోటీ పరీక్షల 'తెలంగాణ జాగ్రఫీ బుక్' ను గురువారం జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఆవిష్కరించారు. యు.ఎల్ రాజు గౌడ్, పిఆర్ఓ రాజ్ కుమార్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సతీష్ కుమార్, జేఏసీ విద్యార్థి సంఘం ,బిసి యువజన సంఘం నాయకులు బి అరవింద్ స్వామి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు రాజు గౌడ్, నవీన్, రాజశేఖర్, ఉపేందర్ నాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 19 నుంచి సికె నాయుడు క్రికెట్ టోర్నమెంట్

హైదరాబాద్, నవంబర్ 20: ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పద్మభూషణ్ కల్నల్ సికె నాయుడు పేరుతో క్రికెట్ టోర్నమెంట్ 2025 ను డిసెంబర్ 19వ తేదీన నిర్వహిస్తున్నట్లు సికె నాయుడు స్పోర్ట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కాకుల శ్రీనివాస్ రావు, తెలంగాణ మున్నూరుకాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ తెలిపారు. గురువారం కాచిగూడలో ఫౌండేషన్ ప్రతినిధులు ఆర్.వి.మహేందర్ కుమార్, తోట శ్రవణ్, ఆకుల బాలక్రిష్ణలతో కలిసి వారు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోని కాపు, మున్నూరుకాపులకు చెందిన యువతలో ఉన్న క్రీడా ప్రతిభాపాటవాలను వెలుగులోకి తీసుకురావడానికి ఈ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రికెట్ క్రీడాకారులకు ఉచిత వసతితో పాటు భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. హైదరాబాద్ వేదికగా జరిగే ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొనే వారికి ఎంట్రి పూర్తి ఉచితమని అన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 30వ తేదీలోగా తమ ఎంట్రిలను పంపించి పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. వివరాలకు సెల్: 8885566588 లో సంప్రదించాలని సూచించారు.



## రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ కొలుకుల జగన్

కుత్బుల్లాపూర్ నవంబర్ 20(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ నుండి దేవమ బస్తి వరకు చేపట్టిన రోడ్డు పనులను గురువారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి తాను శాయశక్తుల కృషి చేస్తారని హామీ ఇచ్చారు. తాను కార్పొరేటర్గా ఎన్నికైన నాటి నుండి డివిజన్ ను అన్ని రంగాలలో ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకుండా పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపయ్య గౌడ్. వేణు యాదవ్. పాపిరెడ్డి. భోగ రాజేష్. రాజు. శ్రీనివాస్. సత్యనారాయణ. బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## ఓయూ లో ముగిసిన క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్

హైదరాబాద్: నవంబర్ 20బీ( వాయిస్ టూ డే): సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ సంస్థ కోసం కాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ను గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయం హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో సిఎఫ్ఆర్డి భవనంలోని నిర్వహించారు. ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ ను ఓయూ కు చెందిన ఎంఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ ప్రత్యేకతల విద్యార్థులకు మాత్రమే నిర్వహించారు. మొత్తం 150 మంది విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమాన్ని హెచ్సిడిసి డైరెక్టర్ ప్రొ. జి. విజయా చరణ్ కోఆర్డినేటర్ డా. ఉ. సూర్యవల్లి ప్రారంభించారు. ఈ డ్రైవ్ ఆన్లైన్ మోడ్ లో నిర్వహించబడింది. లో ప్రొ. జి. విజయా చరణ్ విద్యార్థుల ఉత్సాహభరీతంగా పాల్గొనడాన్ని అభినందించారు. విద్యార్థులు తమ డొమైన్ నైపుణ్యాలతో పాటు ప్రెజెంటేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూలో తమను సమర్ధంగా వ్యక్తీకరించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఇటువంటి నైపుణ్యాలు ఇంటర్వ్యూవర్ను ఆకర్షించి కార్పొరేట్ రంగంలో ప్రత్యేకతను కలిగిస్తాయని తెలిపారు. డా. ఉ. సూర్యవల్లి విద్యార్థులను అన్ని అసెస్మెంట్ రౌండ్లలో తమ శ్రేష్ఠతను ప్రదర్శించేందుకు ప్రోత్సహించారు. అకాడెమిక్ నుండి కార్పొరేట్ ప్రపంచానికి మార్పులో సహాయపడే నిష్ స్కిల్ సెట్స్ ను అభివృద్ధి చేసుకోవడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు సూచించారు. రిక్రూట్మెంట్ ప్రక్రియ ఆన్లైన్ అసెస్మెంట్ టెస్ట్ తో ప్రారంభమై, షార్ట్లిస్ట్ అయిన విద్యార్థులకు తదుపరి రౌండ్లు నిర్వహించబడనున్నాయన్నారు.



## “ట్రావెల్ హంగామా సేల్” టూర్‌ను ప్రారంభించిన సదరన్ ట్రావెల్స్

లకిడికపూల్ : నవంబర్ 20 ( వాయిస్ టుడే ): ప్రముఖ ట్రావెల్ బ్రాండ్ సదరన్ ట్రావెల్స్ దేశీయ %ఒ% అంతర్జాతీయ టూర్లపై భారీ రాయితీలతో “ట్రావెల్ హంగామా సేల్” టూర్ ను ప్రారంభించింది. ఈ మేరకు లకిడికపూల్ కార్యాలయంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమోహన్ ఆలపాటి మాట్లాడుతూ...ట్రావెల్ హంగామా నవంబర్ 21నుండి ప్రారంభం కానుందని వెల్లడించెరు. ఈ సేల్‌లో హాలిడే ప్యాకేజీలపై 60 వేల రూపాయల వరకు క్యాష్‌బ్యాక్,అంతర్జాతీయ టూర్లపై ప్రత్యేక ఉచిత గిఫ్టులు, ఎర్లీ–బర్డ్ ఆఫర్లు,ఈ యంఐ సౌకర్యాలు అందుబాటులో ఉంచమన్నారు.కేవలం 5 వేల రూపాయల టోకెన్ ఏ టూర్‌నైనా రాయితీతో బుక్ చేసుకునే అవకాశం కల్పించామన్నారు. అయోధ్య, వారణాసి, హిమాచల్, కేరళ,కాశ్మీర్ నుంచి యూరప్, దుబాయ్, శ్రీలంక,వియత్నాం, సౌత్ ఆఫ్రికా వరకు 2500 కస్టమైజ్డ్, గ్రూప్ ప్యాకేజీలుఅందుబాటులో ఉన్నాయని వివరించారు.తొందరలో “మహా ధమాకా లక్కీ డ్రా 2024” ఫలితాలుప్రకటిస్థామన్నారు. 21 నవంబర్ నుంచి ప్రారంభం కానున్న “లక్కీ డ్రా 2025”లో కొత్త కారు సహా 25కి పైగా బహుమతులు గెలుచుకునే అవకాశం ఉందనితెలిపారు. అన్ని ఆఫర్లు సదరన్ ట్రావెల్స్ బ్రాంచులు, అధికారిక వెబ్‌సైట్ www.southern travels.com ద్వారా పొందవచ్చున్నారు.



## వందేమాతరం సామూహిక గీతాలాపన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : డిసెంబర్ 1వ తేదీన పటాన్చెరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన వందేమాతరం 150 వసంతాల సామూహిక గీతాలాపన కార్యక్రమ ఏర్పాట్లను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. గురువారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలిసి పటాన్చెరు పట్టణంలోని నొవపాన్ పరిశ్రమ సమీపంలో గల ఖాళీ స్థలంలో కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. 30 వేల మంది విద్యార్థులు ఒకే సమయాన సామూహిక గీతాలాపన చేసేలా కార్యక్రమాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## నిజాం కళాశాల MCA విభాగ HOD రాందాస్ నాయక్ అసభ్య ప్రవర్తనపై ఆందోళన

హైద్రాబాద్ (వాయిస్ టుడే):స్త్రీ శక్తి దివస్ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న సెమినార్‌కు MCA విద్యార్థులను ఆహ్వానించడానికి వెళ్లిన ఏబీవీపీ కార్యకర్తలపై, అలాగే భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో అపూర్వ స్థానాన్ని కలిగిన ఝాన్సీ లక్ష్మీబాయి వంటి మహనీయ నాయికపై %వీజూ% విభాగాధిపతి ప్రొఫెసర్ రాందాస్ నాయక్ అసభ్యకరంగా, అతి నీచంగా వ్యాఖ్యానించడానికి ఏబీవీపీ ఖండించింది. ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ %–% నిజాం కళాశాల యూనిట్ ప్రతినిధులు, కళాశాల ప్రిన్సిపాల్ గారికి వినతిపత్రం సమర్పించారు. ప్రొఫెసర్ రాందాస్ నాయక్‌పై వెంటనే విచారణ ప్రారంభించి, ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని, అలాగే భవిష్యత్తులో విద్యార్థులపై, కార్యకర్తలపై ఎవరైనా అధ్యాపకులు అసభ్య భాష వాడకుండా కఠిన మార్గదర్శకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

విద్యార్థుల ప్రతినిధులు పేర్కొంటూ, “ఝాన్సీ లక్ష్మీబాయి వంటి స్వాతంత్ర్య సమర యోధురాలపై వ్యాఖ్యలు చేయడం కేవలం వ్యక్తిగత అవమానమే కాదు, దేశ గౌరవాన్ని దెబ్బతీయడమే. విద్యార్థులను సెమినార్‌కు ఆహ్వానించడానికి వెళ్లిన మా కార్యకర్తలను అవమానించడం పూర్తిగా అంగీకారయోగ్యం కానిది,” అన్నారు. ఈ ఘటనపై కళాశాల వాతావరణంలో ఉద్రిక్తత నెలకొనగా, విద్యార్థి సంఘాలు ప్రొఫెసర్‌పై సరైన చర్యలు తీసుకునే వరకు ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని ఏబీపీ హెచ్చరించింది.




## రాజీవ్ యువ వికాస్ పథకానికి నిధులు విడుదల చేయాలి

### తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్ద యాదయ్య

హైద్రాబాద్ (వాయిస్ టుడే): రాజీవ్ యువ వికాస్ పథకానికి చేయూతనిచ్చి నిధులు విడుదల చేయాలని తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గద్ద యాదయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాజీవ్ యువ వికాస్ పథకంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గద్ద యాదయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువతకు ఎంతో లబ్ధి చేకూరుతుందని అటువంటి పథకాన్ని ప్రారంభించకుండా నిధులు కేటాయించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. వెంటనే నిధులు కేటాయించి ప్రతి యువతకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఏకు తిరుపతి, కల్లేపల్లి లక్ష్మీనారాయణ, లాయర్ మల్లన్న, కొండ్రు పురుషోత్తం, బి ఎన్ రామచంద్రరావు, కళ్యాణి, కల్పన, విజయలక్ష్మి, ప్రకాష్, విజయ్ కుమార్, ప్రొఫెసర్ నతానియల్, హెచ్ ఆర్ మోహన్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

# గీతంలో ఉల్లాసంగా కేక్ మిక్సింగ్ వేడుక

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం ఉత్సాహభరితమైన, ఆనందకరమైన కేక్ మిక్సింగ్ వేడుకతో పండుగ సీజన్ ను స్వాగతించింది. క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ నేతృత్వంలో ఆతిథ్య విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమం, క్రిస్మస్ యొక్క వెచ్చదనం, స్ఫూర్తిని జరుపుకోవడానికి వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులందరినీ ఒకచోట చేర్చింది.

ప్రపంచ వ్యాప్తంగా గౌరవించబడే సంప్రదాయమైన కేక్ మిక్సింగ్ వేడుక ఆశ, ఆనందం, కొత్త ప్రారంభాలను సూచిస్తుంది. గీతంలో, ఈ వేడుక ఒక పాక శాస్త్ర ఆచారానికి మించి జరిగింది. ఎండిన పండ్లు, గింజలు (నట్స్), సుగంధ ద్రవ్యాలు, వివిధ రసాల ఉల్లాసమైన మిశ్రమంలో పాల్గొనడానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది చేతులు కలిపారు. కృతజ్ఞత, ఐక్యతను ప్రతిబింబించే గొప్ప పండుగ కేక్ లను తయారు చేయడానికి ఈ మిశ్రమాన్ని కొన్ని వారాల పాటు ఊరబెడతారు.

‘సమాజం, భావోద్వేగం, భాగస్వామ్యం యొక్క ఆనందాన్ని ఈ వేడుక సూచిస్తుంది’ అని అంబికా ఫిలిప్ అభిప్రాయపడ్డారు. ‘కేక్ అనేది ప్రేమతో తయారు చేసిన తినదగిన పదార్థం. ఐక్యత, స్నేహం, పండుగ ఉత్సాహాన్ని ఈ వేడుక ప్రతింబిస్తుంద’ని ఆమె అన్నారు. ఈ కేక్ మిక్సింగ్ వేడుక ద్వారా ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలను అధికారికంగా ప్రారంభించినట్టయింది. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.



రావు, ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, డైరెక్టర్–స్కూల్ ఆఫ్ టెక్నాలజీ & డీన్–కోర్ ఇంజనీరింగ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఆతిథ్య బృందంతో పాటు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తంమీద ఇది వేడుకల స్ఫూర్తిని పెంచడమే గాక, ఈ సీజన్ లోనే చిరస్మణీయమైన కార్యక్రమంగా నిలిచిపోయింది.

## రోజు రోజుకు మితిమీరుతున్న హిజ్రాల ఆగడాలకు చెక్

### అమీన్పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో 60 మంది హిజ్రాలకు కౌన్సెలింగ్..

### వివాహాలు, శుభకార్యాలయాల్లో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కేసులు నమోదు చేయండి : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్



పటాన్ చెరు : ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం, అమీన్పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సుమారు 60–మంది హిజ్రాలకు అమీన్పూర్ ఎస్‌హెచ్ఓ నరేష్, ఇన్స్పెక్టర్ కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాహాలు, శుభకార్యాలయాలు, ఇతర ప్రజా ప్రదేశాలలో ప్రజలను బయబ్రాంతులకు గురిచేస్తూ, నేర పూరిత చర్యలకు దిగుతూ ఇబ్బందులకు గురిచేస్తూ బలవంతపు డబ్బు వసూలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. చట్టానికి లోబడి, సమాజంలో అందరిలా సాదారణ జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ శుభకార్యాలయాలు, వ్యాపార సంస్థలు, ఇళ్లకు వెళ్లి ప్రజలను బయబ్రాంతులకు గురిచేస్తూ, నేర పూరిత చర్యలకు దిగుతూ బలవంతపు డబ్బు వసూలు చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడినట్లయితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కేసులు నమోదు చేయాలని ఎస్‌హెచ్ఓలకు ఆదేశించినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగినట్లయితే, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించడం జరిగింది.



## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన ఎన్నికల్లో BRTU యూనియన్ పై11 ఓట్ల తేడాతో బిఎంఎస్ విజయం

నాచారం (వాయిస్ టుడే) :ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో జరిగిన ఎన్నికల్లో %దీ=ఖ% యూనియన్ పై11 ఓట్ల తేడాతో బిఎంఎస్ విజయం సాధించింది దాని సందర్భంగా ఈరోజు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ని కలవటం జరిగింది %దీమీ% మిటీ సభ్యులకుకమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసినారు గెలుపొందిన ప్యానల్ సభ్యుల వివరాలు అడ్వైజర్, చెన్నకేశవరావు, అధ్యక్షులు ఏ రాము జనరల్ సెక్రెటరీ %ఱ% కోటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ %వీ% దశరథ్, వై శ్రీనివాస్ పి సంపత్ డి యాదగిరి పి హరి ప్రసాద్ జాయింట్ సెక్రెటరీ ఎం చంద్రమౌళి %జీ% ప్రకాష్ %ఖ% రామాంజనేయులు, %దీ% కొమురయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ బి వాసుదేవులు ఏం ఆగయ్య %ు% బాలరాజు %ఖ% శంకర్ %+% ప్రవీణ్ కుమార్ ట్రెజరస్ %జు% మహేష్ %జూ% వెంకటేశం కమిటీ మెంబర్స్ %=% యాదగిరి ఎస్సీ భారీ %ఱ% ఉమేష్ శ్వర్ మహిళా సెక్రెటరీ %ఖ% అనురాధ %జ%రమ %+% మహేశ్వరి పి సుశీల ఎం శ్యామల కృష్ణకుమారి కే నాగమణి ప్యానల్ గెలుపు పొందటం జరిగింది జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ జరుపుకోవడం జరిగింది



భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెంలో ఉంటున్న విద్యార్థిని సుస్మితకి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు బుక్స్, స్టడీ చైర్, టేబుల్ ప్యాడ్‌ను అందజేసిన భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి తదితరుల దృశ్యం.

– భువనగిరి యాదాద్రి జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి)

# ఎమ్మెల్యే సారు.. ఎస్టిపి ప్లాంటును అలైన్మెంట్ చేంజ్ చేసి... వేరే ప్రాంతంలోకి మార్చండి

**4 కాలనీల ప్రజల విజ్ఞప్తి**

**– జేఏసీ గౌరవ అధ్యక్షుడు నోముల మైసయ్య**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– మా ప్రాంతంలో ఎస్టిపి ప్లాంటును ఏర్పాటు చేయడంతో, తమ కాలనీలకు దుర్వాసన వచ్చి.. అనేక ఇబ్బందుల పాలు, రోగాల బారిన పడతామని ఈ ప్రాంతం నుండి ఎస్టిపి ప్లాంటును మూసి పరివాహక ప్రాంతానికి తరలించాలని, నాలుగు కాలనీల జేఏసీ గౌరవ అధ్యక్షుడు నోముల మైసయ్య గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా ఉప్పల్ హిల్స్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ సమాధానం సొసైటీ, కుర్మానగర్ కాలనీల పక్కన నిర్మాణం చేపడుతున్న (ఎస్ టి పి) పాయింట్ ను వెంటనే తొలగించి వేరే ప్రాంతంలో నిర్మాణం చేపట్టాలని సంబంధిత ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని కలిసి నేరుగా వినతి పత్రం అందజేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ ప్రాంతం మంతా నివాస యోగితా ప్రాంతమని,ఇక్కడ 4000 కుటుంబాలు నివసిస్తున్నారని, ఎస్ టి పి పాయింటును ఇక్కడ నిర్మాణం చేపడితే అనేక దుర్వాసన వచ్చి రోగాల బారిన పడతారని, ఈ ఎస్ టి పి పాయింట్ పీర్జాదిగూడ కు సంబంధించింది కాబట్టి పీర్జాదిగూడ ప్రాంతంలో ఇట్టి నిర్మాణం చేపట్టాలని, మూసి పక్కన ఏర్పాటు చేయాలని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్



కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డికీ కూడా కలిసి వినతిపత్రం అందజేశామని వారు వివరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని, అవసరమైతే, రాష్ట్ర మున్సిపల్ శాఖ, నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత ఆర్డీవో, ఎమ్మార్వో తో మాట్లాడి సర్వే చేయించి వేరే ప్రాంతంలోకి ఈ ఎస్ టి పి పాయింట్ ను మార్చేందుకు తాను కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా నాయకులు సంబంధిత ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఉప్పల్ స్థానిక కార్పొరేటర్ మందముళ్ళ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల్లా పరమేశ్వర్ రెడ్డి లు మాపై దయతలంచి, కాలనీల మధ్యల ఉన్న ఎస్టిపి పాయింట్ను ఎత్తివేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు కాలనీల చెందిన సభ్యులు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులుగా ఏర్పడి ఈ వినతి పత్రము అందజేసినట్లు, జేఏసీ గౌరవ అధ్యక్షులు నోముల మైసయ్య, అధ్యక్షుడు బాజా అబ్బయ్య, సలహాదారులు సజ్జనపు సోమయ్య,ట్రెజరర్ బెల్లంకొండ నరసింహ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శీలం నరసింహ, చింతకింది శ్రీనివాస్, దయాకర్, దామెర అశోక్, నా కీర్తి శీను, యాదగిరి, విపి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం, రాష్ట్రంలో ప్రస్తుతం కుట్రపూరిత రాజకీయాలు నడుస్తున్నాయి: ఎమ్మెల్సీ కవిత

శేరిలింగంపల్లి, నవంబర్ 20 (వాయిస్ టుడే): దేశంలో ప్రస్తుతం కుట్రపూరిత రాజకీయాలు నడుస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా పర్యటనకు సంబంధించి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని పిఏ నగర్ లో కవిత, జాగృతి బృందం పర్యటించారు. ఈ నేపథ్యంలో కవిత పలు బస్తీ లలో పర్యటించారు. మంచినీరు, రోడ్లు, డ్రైనేజ్, పింఛన్లు, రేషన్ కార్డులు, బస్తీ దవాఖాన, స్మశాన వాటిక మరి ముఖ్యంగా చెత్త డంపింగ్ యార్డు వంటి సమస్యలు అక్కడి నివాసితులు కవిత దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణలోనే రిచెస్ట్ నియోజకవర్గంగా పేరుగాంచిన శేరిలింగంపల్లిలో ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీలు, పెద్ద పెద్ద రోడ్లు, అద్దాల మేడలు, విల్లాలు ఉన్నాయి కానీ దీపం కిందనే నీడ ఉన్నట్లు శ్రీమంతులు ఉండే ప్రాంతాల పక్కనే బస్తీలు కూడా ఉన్నాయని అక్కడ నివసిస్తున్న పేద ప్రజల పరిస్థితి దయనీయంగా ఉందని కవిత అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆమె తీవ్రస్థాయిలో మన్నిపడ్డారు. ప్రజలను మభ్యపెట్టి కాలయాపన చేయడం మానేసి ప్రభుత్వం ప్రజల పక్షాన



నిలబడి వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అంటే పైన పటారం లోన లోటరాం అన్న మాదిరిగా తయారైందని కవిత ఎద్దేవ చేశారు. శేరిలింగంపల్లిలోని 64 చెరువులు ఉండేవని వాటిలో చాలా వరకు కబ్జాలకు గురయ్యాయని ఆమె ఆరోపించారు. స్మశాన వాటికల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని, స్మశాన వాటిక లోని పాములు ఇళ్లల్లోకి చేరుతున్నాయని చెప్పారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్, జిహెచ్ఎంసి అధికారులు బస్తీలలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగారిసిన తీర్చేదిగా ప్రణాళికలు రచించాలని అన్నారు. బస్తీ వాసుల పట్ల ఎల్లవేళలా తెలంగాణ జాగృతి నిలబడుతుందని కవిత అన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీకి రాష్ట్ర గవర్నర్ అనుమతి ఇవ్వడంపై మీడియా ప్రతినిధుల ప్రశ్నకు కవిత ఘాటుగా స్పందించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంకి పని పాట లేదని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని, ప్రజలకు మొహం చూపలేక ప్రతిపక్షాల మీద ఏ కేసులు పెడదామా ఏ రీతిగా ఇబ్బందులు పెడదామా అనేదానిపైన దృష్టి పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, దేశంలో చట్టం, న్యాయం ఉన్నాయని తమకు నమ్మకం ఉందని. ఈ రాజకీయ కుట్రలను ప్రజలు తిప్పికొడతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో కక్షపూరితమైన రాజకీయాలు నడుస్తున్నాయని, చెప్పడానికి నేనే నంబర్ వన్ ఉదాహరణ అని, సెకండ్ కేటీఆర్ అని 3,4,5 నంబర్లలో ఎవరు ఉండబోతారో అని హాస్యభరితంగా సమాధానం ఇచ్చారు.



## మూసాపేట డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు నిధులు కెటాయించండి

### కార్పొరేటర్ మహేందర్

కూకట్ పల్లి, నవంబర్ 20(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ పరిధిలోని స్టాండింగ్ కమిటీ సమావేశాలకు వెళ్లి నా మూసాపేట్ డివిజన్ కు నిధులు కేటాయించడంలో జాప్యం ఎందుకు? డివిజన్లో మౌలిక సదుపాయాల కొరత పై అధికారులను నిలదీశారు. కేంద్ర ప్రభుత్వము నుండి వచ్చిన నిధులను అన్ని డివిజన్లకు సమానంగా ఎందుకు వినియోగించడం లేదు?

జిహెచ్ఎంసి మేయర్ సమాధానం చెప్పాలి, జిహెచ్ఎంసి సుప్రీమ్ ఎవరు అనే విషయంపై వారిని నిలదీశారు. సంవత్సరాలు గడుస్తున్న ఎక్కడి పనులు అక్కడే ఉండడం, అధికారులు బడ్జెట్ లేదని, దీంతో పేరుతో ఏ పని అడిగినా దాటేయడం దారుణం అన్నారు. జిహెచ్ఎంసి బడ్జెట్ కేవలం పేపర్లకే పరిమితం అవుతుందని, ప్రజా సంక్షేమానికి ఉపయోగించేది ఎంతో తెలియపరచాలని, నిలదీసినా తోటి కార్పొరేటర్లు మల్కాజ్ గిరి శ్రవణ్, సరూర్ నగర్ శ్రీవాణి లతో ధర్నా చేపట్టడంతో అక్రమంగా మమ్మల్ని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం దిక్కుమాలిన చర్యగా నేను భావిస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోసం మేము అధికారులను నిలదీస్తే నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మాపై అక్రమ కేసులు పెట్టడమే ప్రధమ కర్తవ్యంగా పెట్టుకున్నట్లు భావిస్తున్నామన్నారు.



## తెలంగాణలో పెట్టుబడుల కోసం జపాన్లో పర్యటించిన డా.పైడి ఎల్లారెడ్డి

హైద్రాబాద్ (వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా సఫల ఆర్గానిక్ కంపెనీ సీఈఓ, సైంటిస్టు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి జపాన్లో పర్యటిస్తున్నారు. వారం రోజుల పర్యటనలో భాగంగా అక్కడి పలు వ్యాపార, వాణిజ్య సంస్థల సీఈఓలతో సమావేశం అయ్యారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకున్న అపారమైన అవకాశాలను అక్కడి ప్రతినిధులకు వివరించారు. దీంతో పాటుగా జపాన్కు చెందిన ఆయిచిన్ ప్రెచ్చర్ గవర్నర్ హిదెకి ఒమురాను తెలంగాణ ప్రభుత్వం తరపున కలిసి తెలంగాణ రాష్ట్రంలో పర్యటించాలనీ అందుకు సంబంధించిన తెలంగాణ ప్రభుత్వ ఆహ్వాన లేఖను అందజేశారు. అనంతరం ఎల్లారెడ్డి తన బృందంతో కలిసి జపాన్ నగోయ రాష్ట్రంలోని స్టార్టప్ సెంటర్ను సందర్శించారు. ఆయిచికెన్లో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన టయోటా మోటార్ కంపెనీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో హిదెకీ ఒమురా మాట్లాడుతూ డాక్టర్ పైడి ఎల్లారెడ్డి చేస్తున్న విశేష సేవా కార్యక్రమాలను కొనియాడారు. అక్కడి దేశ గౌరవార్థం డా. పైడి ఎల్లారెడ్డిని అసెంబ్లీ చైర్మెన్ కుర్చీలో కూర్చోబెట్టి గౌరవించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ ట్రేడ్ డివిజన్ డైరెక్టర్ అతుసుషి సవాడా. వైస్ చైర్పర్సన్ ఐచ్చి పర్ఫెక్చల్ అసెంబ్లీ ప్యూమిహిర్ నంభు, జపాన్ ప్రభుత్వ ఇంటర్నేషనల్ అఫైర్ డివిజన్ కెన్జి తక్కుషిమా తదితరులున్నారు.

## సీఎంఆర్ఎఫ్ ఆడబిడ్డలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్ పల్లి, నవంబర్ 20(వాయిస్ టుడే): టి పి సి సి ఉపాధ్యక్షులు మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం కూకట్ పల్లి తహసిల్దార్ కార్యాలయం లో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు నేరుగా చెక్కులు అందజేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం చేసారు, తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా జరిగితే అక్కడ ప్రోటోకాల్ ప్రకారం ఉన్న ముఖ్య అధికారి ప్రభుత్వం మరియు ఆ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ప్రతినిధిలు మరియు తదితర శాఖల మంత్రుల ఫొటోలు, అలాగే ఆ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు తెలియజేస్తూ ఒక బ్యానర్ రూపం ప్రదర్శిస్తూ సదరు కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యత అధికారుల పైన ఉందని అన్నారు. ఈ సందర్భంగా అది రాజ్యాంగ పరమైన సూచిక అని బండి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, పుష్ప రెడ్డి , ప్రవీణ్, కృష్ణ రాజ్పుత్, అరవింద్ రెడ్డి, అప్పారావు, రంగస్వామి, జమీర్ ,రాజు, శివ చౌదరి, సంధ్య రజిత తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి దీక్షపరుల స్వాములకు అన్నదాన ప్రసాదం

### ఆలయ చైర్మన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి, నవంబర్ 20(వాయిస్ టుడే): కూకట్‌పల్లి అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్యా అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం అయ్యప్ప స్వాములకు బిక్షను ఎర్రవల్లి వాసుదేవరావు గురుస్వామి సమర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు గురుస్వామి స్వయంగా కార్యక్రమంలో పాల్గొని, వాసుదేవరావు స్వామితో కలిసి అయ్యప్ప భక్తులకు బిక్ష సమర్పించారు. రాజేశ్వరరావు గురుస్వామి మాట్లాడుతూ "శ్రీ అయ్యప్ప స్వామివారిపై ఉన్న భక్తి, ఆరాధనతో వారి కోరిక మేరకు బిక్ష సమర్పించే భాగ్యాన్ని వాసుదేవరావు పొందారు,ఈ సేవ ద్వారా స్వామివారి కృపాకటాక్షాలు వారికి వారి కుటుంబానికి లభించడం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు.



కార్తీక మాసం చివరిరోజు గురువారం అమావాస్య రోజున ఉప్పల్ హెచ్ఎండి లేఔట్ లో గల శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో జరిగిన హోమంలో పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొట్టు వెంకట్, వాయిస్ టుడే మేడ్చల్ ప్రతినిధి మండవ శ్రీశైలం తదితరులు దృశ్యం. - ఉప్పల్ ( వాయిస్ టుడే ప్రతినిధి)

## నిరుపేదలకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్

### చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, నవంబర్ 20(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలం పరిధిలో ఎమ్మార్వో కార్యాలయంలో బాలానగర్ ప్రాంతానికి చెందిన పెళ్లయిన ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 67 లబ్ది దారులకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాడు ఎంతో మానవతా దృక్పథంతో పేద ఇంటి ఆడబిడ్డకు అండగా నేనున్నానంటూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశంలో ఎక్కడా లేనటువంటి గొప్ప పథకాన్ని ప్రారంభించి నిరుపేదలకు అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ అధికారంలోకి వస్తే తులం బంగారం కూడా ఇస్తుందని, అబద్ధపు హామీలు చెప్పి అధికారుల్లోకి వచ్చి ఒక్క హామీ నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మందడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# "అక్రమ కేసులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడవు"

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్, (వాయిస్ టుడే): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామారావుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న "కక్ష సాధింపు చర్యలు" ప్రజలు గమనిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు మరియు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర విమర్శించారు. గురువారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్. సురేష్ రెడ్డి తదితరులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.

"చోటా భాయ్ అడగగానే బడే భాయ్ అనుమతి ఇచ్చారు"

ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్ అనుమతులు ఇచ్చారని ఆరోపిస్తూ, "చోటా భాయ్ రేవంత్ అడగగానే బడే భాయ్ మోదీ వెంటనే కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్ అనుమతి ఇచ్చారు" అని రవిచంద్ర వ్యాఖ్యానించారు.

**ఫార్ములా-ఈ కేసు:** "లొట్టపీసు కేసు.. డైవర్షన్ పాలిటిక్స్"

ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు ఏసీబీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, ఈ కేసులో కేటీఆర్ గతంలో మూడు సార్లు ఏసీబీ ఎదుట హాజరయ్యారని లై డిటెక్టర్‌కు కూడా సిద్ధమని ప్రకటించారని రవి చంద్ర గుర్తు చేశారు. ఫార్ములా-ఈ రేస్ పూర్తిగా పారదర్శకంగా జరిగిందని, నగదు లావాదేవీలు ఏవీ జరగలేదని చెప్పారు. "ఇది లొట్టపీసు కేసు. ఇచ్చిన హామీలను నెరవేర్చలేక రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని



మరల్చేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు" అని మండిపడ్డారు.

**"కాంగ్రెస్-బీజేపీ కలసి ప్రాంతీయ పార్టీలను బలహీనపరుస్తున్నాయి"**

బీహార్‌లో ఆర్జేడీని, ఢిల్లీలో ఆప్‌ను బీజేపీ%-%కాంగ్రెస్ కలిసి అణగదొక్కినట్లే, ఇప్పుడు తెలంగాణలో బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి చేసిన ఫిర్యాదులు పట్టించుకోలేదని తెలిపారు.

**హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను నాశనం చేసే ప్రయత్నం**

ఫార్ములా-ఈ రేస్ విజయవంతంగా జరగడంతో హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు, విదేశీ పెట్టుబడులు పెరిగాయని, ఆ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందని రవిచంద్ర ఆరోపించారు. "హైదరాబాద్‌ను గ్లోబల్ మ్యాప్‌లో నిలిపిన కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష" అని అభిప్రాయపడ్డారు.

**"దాడులు, బెదిరింపులు బీఆర్ఎస్ శ్రేణులు వెనుకడుగు వేయవు"**

న్యాయం తమ పక్షాన నిలుస్తుందని, న్యాయస్థానం ముందే కేసులను తేల్చుకుంటామని స్పష్టం చేశారు. "ఎన్ని కేసులు బనాయించినా బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడరు. న్యాయవ్యవస్థపై మాకు పూర్తి విశ్వాసం ఉంది" అని రవి చంద్ర తెలిపారు.

**కేటీఆర్‌పై కక్షసాధింపు చర్యలు తగవు**

కేటీఆర్ గౌరవం, ప్రతిష్టలను దెబ్బతీయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుతంత్రానికి దిగుతోందని, ప్రజలు ఈ చర్యలన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు.

# మానవ అక్రమ రవాణా నివారణ ప్రధాన లక్ష్యంగా సేఫ్ విలేజ్

## నేరాల సమీక్షలో పోలీస్ అధికారులతో డిజిపి బి.శివధర్ రెడ్డి




సికింద్రాబాద్, నవంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో మానవ అక్రమ రవాణా ను అరికట్టేందుకు ఎంపిక చేసిన జిల్లాలలో 'సేఫ్ విలేజ్ ప్రోగ్రాం' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలోని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో గురువారం డిజిపి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో నేరాల స్థితిగతులను సమీక్షించారు. ముఖ్యంగా తీవ్రమైన నేరాలు, ఆర్థిక నేరాలు, బాలలకు సంబంధించిన నేరాలపై ఈ సందర్భంగా లోతుగా చర్చ జరిపారు. ఈ సమీక్ష సందర్భంగా డిజిపి మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టేందుకు ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని ఏడు జిల్లాల పరిధిలో 'సేఫ్ విలేజ్ ప్రోగ్రాం'పై విస్తృత కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలియజేశారు. మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాలలో స్వచ్ఛంద సంస్థ ల సహకారంతో ఈ కార్యక్రమాలను చేపట్టి, ఫలితాలను బట్టి అవసరమైతే మిగిలిన ప్రాంతాలకూ విస్తరిస్తామన్నారు. ఈ కార్యక్రమాలను నిర్వహించడంలో మానవ అక్రమ రవాణాను అరికట్టడమే ప్రధాన ఉద్దేశంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అంతే కాకుండా, పొరుగు రాష్ట్రాల సరిహద్దులుగా కలిగిన జిల్లాల ఎస్పీలు ఆయా రాష్ట్రాలకు సంబంధించిన అధికారులతో సమన్వయ సమావేశాలను ఏర్పాటు చేసుకొని, అంతర్రాష్ట్ర నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిజిపి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సిఐడి విభాగంలో నేర విశ్లేషణ, సాంకేతికత కోసం క్రైమ్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఎనాలసిస్ పేరుతో ప్రత్యేక వింగ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవినీతికి పాల్పడే సిబ్బందిపై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, మెదక్ జిల్లాలోని టేక్మాల్ (టెక్మాల్)లో జరిగిన సంఘటన పునరావృతం కారాదని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మరోసారి అధికారులను గట్టిగా హెచ్చరించారు. కింది స్థాయి సిబ్బంది అవినీతికి పాల్పడితే, వారిని పర్యవేక్షించడంలో విఫలమైన ఉన్నతాధికారులపై నా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం.భగవత్, సిఐడి అడిషనల్ డిజిపి చారు సిన్హా, మల్టీజోన్ -2 అడిషనల్ డిజిపి డి ఎస్ చౌహాన్, మల్టీ జోన్‌బి1 ఐజిపి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఐజీపీలు డాక్టర్ ఎం ,రమేష్, కె .రమేష్ నాయుడు, ఎస్పీలు నవీన్ కుమార్, వెంకటలక్ష్మి, సతీష్, లీగల్ అడ్వైజర్ అజయ్ కుమార్, తదితరులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన నేర సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కార్డెన్ సర్చ్

కూకట్ పల్లి, నవంబర్ 20(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలోని జనతా నగర్‌లో డిసిపి బాలానగర్ కె. సురేష్ కుమార్ సర్ పర్యవేక్షణలో సమాజ భద్రతను పెంపొందించడానికి గురువారం శాంతిభద్రతలను కాపాడటానికి కార్డాన్, సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు. ఈ క్రమంలో డీసీపీ సురేష్ కుమార్ తో పాటు కూకట్ పల్లి, బాలానగర్, బాలానగర్ జోన్ పరిధిలో 12 ఇన్‌స్పెక్టర్లు, 22 ఎస్సైలు, హెచ్‌సిలు & పిసిలు - 193. ట్రాఫిక్, ఎస్‌ఓటి, షీ టీమ్‌లు, ఎఆర్ ప్రధాన కార్యాలయాలతో పాటు. కార్యాచరణ ముఖ్యాంశాలు కార్డాన్ & సెర్చ్ సమయంలో సుమారు 1300 ఇళ్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో 2 గంజాయి వినియోగదారులను అరెస్టు చేశారు.సరైన పత్రాలులేని15 వాహనాలు (డాక్యుమెంట్లు లేకుండా) స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాల నివాసితుల ధృవీకరణ, తెలంగాణ: 38% ఆంధ్రప్రదేశ్: 32% ఒడిశా: 19% పశ్చిమ బెంగాల్- 2%, ఉత్తరప్రదేశ్- 3% బీహార్ - 2%, అస్సాం - 1%, మహారాష్ట్ర- 1% ఇతర రాష్ట్రాలు: 2 %, గృహ వివరాల ప్రకారం ఇంటి యజమానులు %-% 25%, అద్దెదారులు %-% 75% బస వ్యవధి: 10 సంవత్సరాలు %- 41%,5-%10 సంవత్సరాలు %- 15% 0-%5 సంవత్సరాలు %-% 44%, ఇతరత్రా పరిశీలనలు: నేర చరిత్ర ఉన్న వ్యక్తులు %-% 3%,వాహనాలను కలిగి ఉన్న నివాసితులు - 30% కలిగి ఉన్నారని సమాచారం.



## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన కేవైసిఎస్ నూతన కమిటీ

### పలు సమస్యలపై వినతి

సికింద్రాబాద్, నవంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): కురుమల సమస్యల గూర్చి విన్నవించడానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను నూతనంగా ఎన్నికైన కేవైసిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కుండె వెంకటేష్ కురుమ ఆధ్వరంలో కేవైసీఎస్ నూతన కమిటీ సభ్యులు కలిసి కురుమ ల సమస్యల పై వివరించారు. కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవిని కురుమలకే కేటాయించాలని తెలియజేశారు. దీనికి గాను మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కురుమ యువ చైతన్య సమితి గౌరవ అధ్యక్షులు గొరిగె నర్సింహా కురుమ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తూరి చంద్రమౌళి కురుమ, కార్యనిర్వాహక అధ్యక్షులు కానుగంటి వెంకటేష్ కురుమ, ప్రధాన కార్యదర్శి గౌడ రాజ్ కుమార్ కురుమ, ప్రచార కార్యదర్శి కేమిడి సత్యనారాయణ కురుమ, సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు ముత్త యాదగిరి కురుమ, కట్ట ప్రవీణ్ కురుమ, దెండే బిక్షపతికురుమ, మందుల సత్యం కురుమ, కేమిడి ఉపేందర్ కురుమ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బోదాస్ నరసింహ

నాచారం (వాయిస్ టుడే):తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్ జన్మదిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బోదాస్ నరసింహ,నరేష్, ఆంజనేయులు,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.




## లాలాపేట్ చౌరస్తాలో ప్రజాకవి అందె శ్రీ దశదినకర్మ

నాచారం (వాయిస్ టుడే):లాలా పేట్ చౌరస్తాలోని ప్రజాకవి ఆంధ్ర శ్రీ దశదినకర్మ కార్యక్రమంలో భాగంగా నివాళి అర్పించడం జరిగింది. అనంతరం ఘట్కేసర్ లోని డిజిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన అందెశ్రీ సంస్కరణ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను తార్నాక డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మున్నా అనిరుద్, మాజీ సికింద్రాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిషోర్ యాదవ్, తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఈ రవి మరియు వినోబా నగర్ యూత్ అసోసియేషన్ నాయకులు బోట్ల నరేష్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు వహించాలి

### తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, నవంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన 15 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 7.57 లక్షల రూపాయల విలువైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఆనారోగ్యం బారినపడి చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు. పలు ఆరోగ్య పరమైన సమస్యలు ఎదుర్కొంటున్న వారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెరుగైన వైద్యం పొందలేకపోతున్నారని, నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో మెరుగైన వైద్యం అందించాలని పిలుపునిచ్చారు. వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాగులు, శ్రీహరి, కొండాపురం మహేష్ యాదవ్, లక్ష్మీపతి, శేఖర్, ప్రేమ్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎస్పీ కళాశాలలో ఒక గొప్ప మార్పుకు ఇదే శ్రీకారం రెండో రోజు శిక్షణ

సికింద్రాబాద్ నవంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చిలకలగూడ పిఎస్ డివిజన్ సిబ్బందికి "ఒక గొప్ప మార్పుకు ఇదే శ్రీకారం" అనే కాన్సెప్ట్ తో రెండవ రోజు శిక్షణా కార్యక్రమం ఎస్పీ కాలేజ్, పద్మారావు నగర్ లో గురువారం కొనసాగించారు. కార్యక్రమంలో ఎస్బిఐ చీఫ్ మేనేజర్ టీ.టీ లిజేష్ ఫైనాన్షియల్ సెల్ఫ్ డిసిప్లేన్ గూర్చి, ఎన్. పురుషోత్తం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని సిబ్బందికి తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య, చిలకలగూడ ఏసిపి కె.శశాంక్ రెడ్డి, వారసిగూడ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రెడ్డి, లాలాగూడ డిటెక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, చిలకలగూడ డిటెక్ట్ ఇన్స్పెక్టర్ మధు లు పాల్గొని అమూల్యమైన సందేశాలను సిబ్బందికి అందించారు.



## బిర్యానీలో ఈకలు కలకలం

### 4 చిల్లీస్ రెస్టారెంట్‌పై విద్యార్థుల ఆందోళన






సికింద్రాబాద్, నవంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ ఎన్సీసీ గేటు ఎదురుగా ఉన్న 4 చిల్లీస్ రెస్టారెంట్‌లో ఆహార నాణ్యతపై మరోసారి తీవ్ర వివాదం నెలకొంది. రెస్టారెంట్‌లో వడ్డించిన బిర్యానీలో కోడి ఈకలు కనిపించడంతో విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులు రెస్టారెంట్‌పై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

అపరిశుభ్ర వంటగది - కుళ్లిన చికెన్, నిషేధిత మయోనేజ్ స్వాధీనం

అధికారులు పరీక్ష కోసం బిర్యానీ నమూనాలను సేకరించగా, తదుపరి వంటగదిలో నిర్వహించిన తనిఖీల్లో షాకింగ్ వివరాలు బయటపడ్డాయి.

వంటగది పూర్తిగా అపరిశుభ్రంగా ఉండటం

ఫ్రిజ్‌లో కుళ్లిన చికెన్ నిల్వ

ప్రభుత్వం నిషేధించిన మయోనేజ్ ఉపయోగం

రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌పై రిజిస్ట్రేషన్ నంబర్ తొలగించబడిన అనుమానాస్పద పరిస్థితులు

ఇవన్నీ ఆహార భద్రతా ప్రమాణాల ఉల్లంఘనకే సంకేతమని అధికారులు పేర్కొన్నారు.

### పలుమార్లు ఫిర్యాదులు - అధికారుల నిర్లక్ష్యం

ఫిర్యాదుదారులైన విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ, ఇదే రెస్టారెంట్‌లో ఇటీవలి కాలంలో ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగినప్పటికీ సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. నాణ్యతపై ప్రశ్నిస్తే రెస్టారెంట్ యాజమాన్యం తిరస్కార ధోరణితో ప్రవర్తించిందని, కొన్నిసార్లు బెదిరింపులకు కూడా దిగిందని తెలిపారు. "ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి" అని వారు డిమాండ్ చేశారు.

ఫుడ్ సేఫ్టీ అధికారులు మాట్లాడుతూ, అన్ని ఆహార పదార్థాలకు సంబంధించిన నమూనాలను సేకరించామని, ల్యాబ్ రిపోర్టులు అందిన తర్వాత చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఫుట్‌పాత్ పూర్తిగా పార్కింగ్ నియంత్రణ లేని పరిస్థితి

రెస్టారెంట్ ముందున్న ఫుట్‌పాత్ పరిస్థితి కూడా ఆందోళనకరంగానే ఉంది. ఫుట్‌పాత్ మొత్తాన్ని వాహనాల పార్కింగ్ స్థలంగా వాడుకుంటుండటంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్సీసీ గేటు నుంచి మొత్తం ఫుట్‌పాత్ టీ స్టాళ్లకు, పానీయాల దుకాణాలకు నిలయంగా మారి, బాటసారులు నడిచే అవకాశం లేకుండా మారింది. ఈ పరిస్థితిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

## మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శిగా గోనె శ్రీనివాస్



బోడుప్పల్, వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 20 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను మేడ్చల్ జిల్లాలో అన్ని ప్రాంతాలకు తీసుకెళ్లి బిజెపి పార్టీని అభివృద్ధి చేస్తా, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను మేడ్చల్ జిల్లాలో అన్ని ప్రాంతాలకు తీసుకెళ్లి భారతీయ జనతా పార్టీని అభివృద్ధి చేసేందుకు తన వంతు కార్యక్రమాన్ని నిర్వహిస్తానని నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాసు అన్నారు. బిజెపి పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను నియమించినట్లు గురువారం బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నా పై నమ్మకము తో బాధ్యతలు ఇచ్చినటువంటి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావుకి, జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ కి, ఇందుకు సహకరించిన మాజీ మంత్రి వర్యులు మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ కి, జిల్లా నాయకులకు, మండల నాయకులకు, బోడుప్పల్ బీజేపీ నాయకులకు, ఈ సందర్భంగా గోనె శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. మేడ్చల్ జిల్లాలో బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం నా వంతుగా పూర్తి సమయం ఇచ్చి పనిచేస్తానని, నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల కోసం సేవ చేస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లి, మోడీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రతి మండలం లోని గ్రామ, గ్రామనికి వెళ్లి బీజేపీ అభివృద్ధి కి కృషి చేస్తానని శ్రీనివాస్ అన్నారు. బోడుప్పల్ కార్పొరేషన్ లో మా అధ్యక్షులు తో కలిసి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో విజయం కోసం నిరంతరం పనిచేస్తాననీ ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# టిడబ్ల్యూజేఎఫ్‌తో బసవపున్నయ్యకు సంబంధం లేదు

**– ఫెడరేషన్ నుంచి ఐ అతన్ని తొలగించాం**

**– ఫెడరేషన్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు**




హైదరాబాద్,నవంబర్ 20: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)తో బసవపున్నయ్య అనే వ్యక్తికి ఎలాంటి సంబంధం లేదని, సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడినందున ఆయనను ఫెడరేషన్ నుంచి తొలగించడం జరిగిందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఈనెల 15న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో దాదాపు 30 జిల్లాల నుంచి 130 మంది రాష్ట్ర ఆఫీస్ బేరర్లు,కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు,రాష్ట్ర కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు, సంఘం వ్యవస్థాపక సభ్యులు హాజరయ్యారని, ఈ సమావేశంలో బసవపున్నయ్యను ఫెడరేషన్ నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించారని ఆయన తెలిపారు. గురువారం హైదరాబాద్ లోని ఎన్ ఎస్ ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు ఎం. పద్మనాభ రావులతో కలిసి పలు విషయాలను వెల్లడించారు. గత పదేళ్లుగా సంఘానికి వచ్చిన సభ్యత్వ రుసుము ఎంతో చెప్పకుండా, డైరీ, మ్యాగజిన్ ద్వారా వచ్చిన ఆదాయం లెక్కలు చూపకుండా, జిల్లాల మహాసభలు జరపకుండా అడ్డుకుంటూ సంఘాన్ని విచ్చినం చేస్తున్న బసవ పున్నయ్య ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దుచేసి ఆయనను ఫెడరేషన్ నుండి తొలగించినట్లు తెలిపారు. ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు బసవపున్నయ్యకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఏకగ్రీవ ఆమోదంతో ఏర్పడిన ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ అనుమతి లేకుండా బసవపున్నయ్య గానీ, ఇతరులు గానీ ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీ రద్దయిందని, మళ్ళీ రాష్ట్ర మహాసభ జరిగేంత వరకు రాష్ట్ర కార్యవర్గం ఉండదని,ఎవరికీ ఎలాంటి పదవులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. సంఘం కార్యకలాపాలు అనగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో సభ్యత్వ నమోదు, మహాసభలు, ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర కమిటీ రద్దయినప్పటికీ కొందరు తమ పదవులను ఇంకా వాడుకుంటూ, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలుస్తుందని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫెడరేషన్ పేరుతో కార్యక్రమాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతలు రాష్ట్ర కన్వీనింగ్ కమిటీకి అప్పగించడం జరిగిందని, అదే విధంగా ఇటీవల పలు జిల్లాల్లో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, వ్యవస్థాపక సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా మహాసభల్లో ఎన్నికైన జిల్లా కమిటీలన్నీ యధావిధిగా కొనసాగుతాయని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ప్రకటించిందని మామిడి సోమయ్య తెలిపారు. ఫెడరేషన్ సభ్యులు, ఇతర జర్నలిస్టులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఫెడరేషన్ సంఘానికి ఇంకా తానే ప్రధాన కార్యదర్శినంటూ తిరుగుతున్న బసవపున్నయ్య చెప్పే మాయ మాటలు నమ్మి జర్నలిస్టులు మోసపోవద్దని సూచించారు. ఆయన నిర్వహించే కార్యక్రమాలు కేవలం ఆయన పనిచేస్తున్న పత్రికకు సంబంధించినవి మాత్రమేనని, ఫెడరేషన్ కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఫెడరేషన్ ను కేవలం ఆ పత్రిక జర్నలిస్టులకే పరిమితం చేసి, ఆ పత్రిక ప్లాంట్ యూనియన్ గా మార్చి తన సొంతం చేసుకోవాలని చూస్తున్నారని,ఈ కుట్రలను ఫెడరేషన్ సభ్యులంతా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం నుంచి బహిష్కరణకు గురైన బసవపున్నయ్య,పిల్లి రాంచందర్ లు రేపు రాష్ట్రవ్యాపితంగా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం చట్టవిరుద్ధమని అన్నారు. కేవలం తమ ఉనికిని చాటుకునేందుకు బసవపున్నయ్య వేరు కుంపటి పెట్టి సంఘాన్ని విచ్చిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలకు గానీ, సమావేశాలకు గానీ టీడబ్ల్యూజేఎఫ్ కు సంబంధం లేదని, సంఘం సభ్యులు ఎవరు కూడా ఆయన సొంత కార్యక్రమాలకు వెళ్ళవద్దని మామిడి సోమయ్య కోరారు.

## పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ) :- భువనగిరి పట్టణంలోని ప్రసిద్ధ పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో ఈరోజు ఆలయ చైర్మన్ కొల్లూరి రాజు పర్యవేక్షణలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. పడిపూజ దాత మనీష్ స్వామి పడిపూజ నిర్వాహకులు సాధు ఉపేందర్ గురుస్వామి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పడిపూజలో పాల్గొని అయ్యప్ప దీక్ష దారణ చేసిన వారితో కలిసి భిక్ష చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసం మొదలు గత నెల 20వ తేదీ నుండి పచ్చల కట్ట సోమేశ్వర ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ముఖ్యంగా దాత చిన్న స్వాతి మహేష్ ప్రతిరోజు అన్నదానం చేయడం అభినందనీయమని, ఆలయంలో ఆకాశదీపం, కార్తీకమాస ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలు చేయడం శుభ సూచకమని గురువారంరోజు కార్తీక మాసం చివరి రోజున ఇంత పెద్ద ఎత్తున పడిపూజ అన్నదానం నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్లు దేవరకొండ నరసింహ చారి, కాలేరు లక్ష్మణ్, పోల శ్రీనివాస్ గుప్తా, బచ్చు నరేందర్ ,నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, దర్గాయి హరి ప్రసాద్, చల్ల గురుగుల రఘుబాబు, మాయ ప్రభు, భూషపాక రవి, దర్గాయి దేవేందర్ , ధర్మకర్తలు కాల్వా స్వాతి, సోమ రవీందర్ రెడ్డి, నరాల జంగయ్య, బచ్చు రాజు, పూజారి కప్పగంతుల ప్రవీణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలలో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**:- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా.. గ్రంథాలయ అభివృద్ధికి తమ ఫండ్ నుండి ప్రత్యేక నిధులు కేటాయిస్తాం... ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..**
**ఆలేరు ఎమ్మెల్యేబోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**ఉన్నత చదువులు.. ఐఏఎస్,ఐపీస్ కు ప్రిపరేషన్ అయ్యే నిరుపేద విద్యార్థులకు తాను ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందజేస్తా... యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైజ్ చిస్తి**



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి) :- 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం, నృత్య పోటీలు గురువారంరోజు జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి.అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు,జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్,భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్,భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొత్నక్ ప్రమోద్ కుమార్, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్,బిజెపి టౌన్ ప్రెసిడెంట్ రత్నపురం బలరాం, మాజీ గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్,శెట్టి బాలయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,పింగల్ రెడ్డి,బట్టు రామచంద్రయ్య, బాలేశ్వర్,బీబీనగర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సత్తి రెడ్డి, వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటాలకు పూలమాల అలంకరణతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, బీర్ల అయిలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను తమ నిధులతో అభివృద్ధి చేస్తామని, వారంలో రెండు రోజులైనా సెల్ ఫోన్లు పక్కన పెట్టి ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవాలని, గ్రంథాలయాలను సందర్శించాలని తెలిపినారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వస్తువులకు సోషల్ మీడియాకి దూరంగా ఉంచాలని జిల్లాలోని గ్రంథాలయాలను డిజిటలైజ్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైజ్ చిస్టీ మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంతో పాటు, శాఖ గ్రంథాలయాలు కూడా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. తాను ఎల్లవేళలా గ్రంథాలయాలంలో ఉంటూ విద్యార్థులకు కావలసిన మెరుగైన వసతులు కల్పించేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ చదువులో ప్రతిభ కనపరిచిన నిరుపేద విద్యార్థులకు తాను ఎంతైనా సహాయం చేస్తానని, అలాంటివారు ఎవరైనా ఉంటే తనను నేరుగా కలవాలని, మన ప్రాంతం నుంచి ఐఏఎస్, ఐపీఎస్ కు ప్రిపరేషన్ అవుతున్న నిరుపేద విద్యార్థులు ఎవరు ఉన్నా.. వారికి సహాయం చేసేందుకు నేను వెనుకాడనని ఆయన పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి గ్రంథాలయ నివేదిక చదివి వినిపించినారు.

ఈ కార్యక్రమంలో అతిథులు వారం రోజులపాటు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ పాఠకుల నుండి ఇద్దరిని ఉత్తమ పాఠకులుగా గుర్తించి బహుమతి ప్రధానం చేశారు. చివరగా వందన సమర్పణ మధుసూదన్ రెడ్డి గ్రంధపాలకులు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



## బాలల హక్కులు, వారి పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులు, అధికారుల పై ఉంది

**– యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి ) :- బాలల హక్కులు, వారి పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్క తల్లిదండ్రులపై, అధికారుల పై ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు, వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం అంతర్జాతీయ బాలల పరిరక్షణ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పిల్లలు వారి అభిలాష ప్రకారం వారిని ముందుకు తీసుకువెళ్ళడం, ప్రోత్సహించడం తల్లి దండ్రుల బాధ్యతని,పిల్లల హక్కులు. రక్షణ విషయాలాలో ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపైన సమాజం పైన ఉన్నదనితెలిపారు .అనంతరం పిల్లలకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ..బాలలు బంగారు భవితకు పునాదని జిల్లా సంక్షేమ శాఖ తరపున బాల్య వివాహలు ఆపి కౌన్సెలింగ్ చేస్తున్నారని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరసింహ రావు మాట్లాడుతూ పిల్లలు బడిలో ఉండాలి పనిలో కాదన్నారు. ఆపరేషన్ స్మైల్,ముసా?న్ ద్వారా పని చేసే పిల్లలను రెస్క్యూ చేసి తిరిగి పాఠశాలలో జాయిన్ చేస్తున్నామని, వారిని పనిలో పెట్టుకున్న వ్యక్తులపై శిక్ష, జరిమానాలు విధిస్తున్నామన్నారు. పిల్లల హక్కుల గురించి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అవగాహన ఉండాలని. తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. CWC కమిటీ మెంబర్లు . శివరాజ్. రుద్రమ దేవి. మల్లేశం. ఇస్తారీ . సిడిపిఓలు శైలజ. సమీరా. బీ ఆర్ బీ. కో ఆర్డినేటర్. అనంత లక్ష్మీ..జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది.డీసీపీయు యూనిట్.గ్రేస్ కమీషన్ . గ్రేట్ కమీషన్. ఆదరణ. శాంతి నిలయం. ప్రభుత్వ బాల సదనం. జీవన జ్యోతి. చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్. పిల్లలు . స్కోప్ ఎన్ జీవో సోమ నర్సయ్య,తదితరులు,పాల్గొన్నారు.



## ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన నిందితుడిని అరెస్ట్

**– నిందితుడిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలింపు**

**– వివరాలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి**

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20 (వాయిస్ టుడే): సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన పిట్ల శ్రీకాంత్ అనే వ్యక్తి కార్ టీఎస్ 07 హెచ్ జె 6969 కు 19 న మధ్యాహ్నం సమయంలో ఇల్లంతకుంట నుండి సిరిసిల్ల వెళ్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ సైడ్ ఎవ్వలేదని కారును కొంత దూరం వెళ్లిన తర్వాత తిప్పుకొని వచ్చి ఆర్టీసీ బస్సుకు కారును అడ్డుగా నిలిపి బస్సు డ్రైవర్ బాలరాజును దుర్భాషలాడి బస్సు డ్రైవింగ్ క్యాబిన్లోకి వచ్చి డ్రైవర్ అయిన కల్లూరి బాలరాజును కొట్టి, బస్ అద్దాన్ని పగలగొట్టడానికి రాయితో విసరగా అద్దం పగిలి రోడ్డుకు పక్కన కూర్చున్న వల్లంపట్ల గ్రామానికి చెందిన సండి వజ్రవ్వ మోకాలిపై గాయం కాగా ఘటనను ప్రశ్నించిన ఓబులాపూర్ గ్రామానికి చెందిన ప్రయాణికురాలు బత్తుల రాజవ్వతో కూడా నిందితుడు వాగ్వాదానికి దిగాడు. మొత్తం ఘటనను బస్సు కండక్టర్ తన మొబైల్ ఫోన్‌లో వీడియోగా రికార్డు చేయగా వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిందితుడు నిన్నటి నుండి పరారీలో ఉండగా దాడికి గురైన డ్రైవర్ బాలరాజు ఫిర్యాదు మేరకు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లంతకుంట ఎస్.ఐ అశోక్ ఆధ్వర్యంలో మూడు టీమ్ లు ఏర్పాడి సాంకేతికత ఆధారంగా రహీంఖాన్ పేట గ్రామ శివాలో నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీ గురించి రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు.



## శ్రీ భీమేశ్వర ఆలయాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్

**– భద్రతా సదుపాయాల ప్రారంభం**

వేములవాడ, నవంబర్ 20 (వాయిస్ టుడే): వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ వేములవాడ ఏఎస్పీ శేషాద్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో ఎల్. రమాదేవి గారు స్వామివారి శేష వస్త్రం మరియు లడ్డు ప్రసాదం అందజేశారు. తరువాత ఆలయ భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలు, 15 హ్యాండ్ మెటల్ డిటెక్టర్లు, 5 డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు ప్రభుత్వ విప్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. భక్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు, ఆలయ ఏఈఓలు బ్రహ్మంగారి శ్రీనివాస్, జయకుమారి, జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శ్రీకాంతాచార్యులు, ఇతర ఆలయ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై ఉన్న టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు హైకోర్టు కొట్టివేత

**పూర్తి నిరాధారమైన కేసుగా తోసిపుచ్చిన హైకోర్టు**

**హైకోర్టు తీర్పు నేపథ్యంలో బీజేపీ శ్రేణుల సంబురాలు**



కరీంనగర్,నవంబర్ 20(వాయిస్ టుడే):కేంద్ర మంత్రి బండి సంజయ్ పై ఉన్న టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు హైకోర్టు కొట్టివేయడాన్ని స్వాగతిస్తున్నాం అని మాజీ మేయర్ బీజేపీ నాయకులు యాదగిరి సునీల్ రావు అన్నారు.ఈ తీర్పు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి చెంప పెట్టు అన్నారు.పూర్తి నిరాధారమైన కేసుగా తోసిపుచ్చిన హైకోర్టు బండి సంజయ్ ని నిర్దోషిగా తేల్చింది.ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన బండి సంజయ్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కేటీఆర్ దిగజారి వ్యవహరించారు. ఆనాడు బీజేపీకి వస్తున్న ప్రజాదరణను తట్టుకోలేక సంజయ్ పై కేటీఆర్ వందలాది కేసులు పెట్టి వేధించారు.బండి సంజయ్ కార్యక్రమాలపైనా,బీజేపీ పోరాటాలపైనా అనేక నిర్బంధాలుంచి ఇబ్బంది పెట్టింది.అన్నింటినీ భరిస్తూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేయడంవల్లే బీఆర్ఎస్ ప్రభుత్వం పతనమైంది.ప్రజా కంటకంగా వ్యవహరించే పాలకులకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు అన్నారు.

హిందీ పేపర్ ఉదయం 9 గంటలకు హిందీ పరీక్ష అయితే... అర్ధరాత్రి బండి సంజయ్ పై కేసు పెట్టి అరెస్ట్ చేసిన పోలీసులు దాదాపు రెండు గంటలపాటు పోలీసులు, కార్యకర్తల మధ్య ఘర్షణ మరుసటి బండి సంజయ్ అత్తమ్మ కర్మకాండ కార్యక్రమాలున్నాయని చెప్పినా వినని పోలీసులు

ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడని కూడా చూడకుండా అమానుషంగా వ్యవహరించిన పోలీసులు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ జిల్లాల్లోని అనేక పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పిన పోలీసులు

**రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తల ఆందోళన**

కార్యకర్తలకు భయపడి బొమ్మల రామారాం పోలీస్ స్టేషన్ లో ఉంచిన పోలీసులు. బండి సంజయ్ అక్రమ అరెస్ట్ పై అప్పట్లోనే అమిత్ షా, నడ్డా తీవ్ర ఆగ్రహం

ప్రజా సమస్యలపై పోరాడుతున్న బండి సంజయ్ పై ద్వేషంతో అకారణంగా కేసులు పెట్టి వేధించిందన్న బీజేపీ నాయకులు హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కు చెంప పెట్టు అన్నారు.

## మహాత్మ నగర్‌లోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాలు



తిమ్మాపూర్,నవంబర్ 20(వాయిస్ టుడే):కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లో (ఎల్ ఎం డి) నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు శుక్రవారం నుండి ప్రారంభమవుతాయని దేవాలయ కమిటీ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలియజేశారు.నవంబర్ 21, 22 23 వ తేదీల్లో దేవాలయ ప్రతిష్టా మహోత్సవ వేడుకలు,పూజ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు.దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్త్రా (అయ్యప్పస్వామి),గణపతి, సుబ్రహ్మణ్య,నాగేంద్ర,పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ, మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట,మహా కుంభాభిషేక కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరయ్యే సమస్త భక్తులు,అయ్యప్ప స్వాములకు ఏలాంటి అసౌకర్యం,ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు చేపట్టినట్లు దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు అన్నప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు.హిందూ బంధువులు,అయ్యప్ప భక్తులు ప్రతి ఒక్కరూ ఇట్టి దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొని, శ్రీఅయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.



## నర్సయ్య నేత్రాలు.. ఇద్దరి జీవితాల్లో వెలుగులు

పెద్దపల్లి జిల్లా: నవంబర్. 20 (వాయిస్ టుడే) గోదావరిఖని: పాలకుర్తి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో నివసించే తిరుమల నర్సయ్య (85) వృద్ధుని మృతి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు తిరుమల నర్సయ్య మరణించగా, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధిలు అనుముల లక్ష్మినారాయణ, తాడబోయిన రాములు నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు ఒప్పుకోవడంతో, LVP టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కార్నియాలు సేకరించి హైద్రాబాద్ ఐ బ్యాంక్ పంపించడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన బార్య నర్సమ్మ కుమారులు రమేష్, లింగమూర్తి, శ్రీనివాస్, కుమార్తెలు గుండా విజయ, అడిచర్ల రాజేశ్వరి, అవంచ సునీత లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సి హెచ్ .లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ యం. భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కె .ఎస్ .వాసు, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్,జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్.చంద్రమౌళి, సలహాదారులు యం. రాజిరెడ్డి,మహిళా అధ్యక్షురాలు వి. కవిత , కోశాధికారి చంద్ర ప్రకాష్, బూర్ల శ్రీనివాస్,అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



## పేదలకు చేయూత సీఎంఆర్ఎఫ్‌బీ

**ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యలయం లో ఏళ్ళ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, ప్రాణా లు కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వైద్య సహా యం కోసం ఎవరైనా ఎదురుచూస్తే, మా ద్వారా ప్రభుత్వం వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.చెక్కులు అందుకున్న లబ్దిదారులు ప్రభు త్వం అందిస్తున్న ఈ వైద్య సహాయం తమకు పెద్ద తోడ్పాటు అయ్యిందని పేర్కొంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు NSUI నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠినమైన చర్యలు..!

**మంథని ఎస్ఐ రమేష్...**



పెద్దపల్లి జిల్లా: నవంబర్. 20 (వాయిస్ టుడే) గోదావరిఖని: మంథని పోలీస్ స్టేషన్ పరిధి మంథని పట్టణ ప్రజలు యువత సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహిత ప్రవర్తనపై చట్టపరమైన చర్యలు తీసుకొంటాం అని ఎస్ ఐ రమేష్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా పోస్టులు, కామెంట్లు పెడుతున్నట్లు పోలీసులు దృష్టికి రావడం జరిగిందని, ఇటువంటి చర్యలు ప్రజల ప్రశాంత జీవనానికి, శాంతి, భద్రతలకు ప్రమాదకరమని శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం కలదు అని ఎస్ఐ తెలిపారు. ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ధృవీకరించకుండా పంచుకోవడం, ఇతరులను ప్రేరేపించే వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు కారణమయ్యే వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అందరూ సోషల్ మీడియాను బాధ్యతగా ఉపయోగించాలని, ఏవైనా ప్రేరేపించే పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలో శాంతి, సహనం పాటిస్తూ ఒకరికొకరు గౌరవ విస్తూ ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్ ఐ రమేష్ స్పష్టం చేశారు.

# ప్రమాదవశాత్తు ఆటో అగ్ని దగ్ధం.. హరీష్ రెడ్డి ఆర్థిక సహాయం

**హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆటో డ్రైవర్లను పదివేల ఆర్థిక సహాయం**



పెద్దపెల్లి జిల్లా: నవంబర్. 20 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ పరిధిలోని సీతా నగర్ లో నివాసం ఉంటున్న అస్లాం తన ఇంటి ముందున్న ఆటో ప్రమాదవశాత్తు అగ్ని తో దగ్ధం చేయడంతో జీవనోపాధిని కోల్పోయిన అస్లాం వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాలహరీష్ రెడ్డి 10,000 ఆటో డ్రైవర్ అస్లాం వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.... అనంతరం వారు మాట్లాడుతూ.....రామగుండం నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఆపదలు వస్తే కడుపులో పెట్టి కాపాడుకుంటా అంటున్నారు అంటున్నారు రెండు రోజుల క్రితం కోల్పోయిన అస్లాం బాధతో విలపిస్తూ ఇంటి వద్ద ఉండగా అతని స్నేహితుడు వాళ్ళ హరీష్ రెడ్డికి తెలియపరచగా హరీష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వారి బాగోగులు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలనుఆదుకోవడం కోసం నెలకు 12,000 ఇచ్చి వారికి తోచిన విధంగా ఆదుకుంటామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినప్పటికీ కూడా ఆ హామీని ఎంతవరకు నెరవేర్చక పోవడంతో చాలామంది ఆటో గిరాకీ లేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో అస్లాం తన జీవనోపాధిగా ఉన్న ఆటో దగ్ధం కావడంతో నిస్సహాయ స్థితిలో ఉండగా అతనిపరిస్థితిని తెలుసుకొని వ్యాల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి తోచిన విధంగా ఆదుకోవడం జరిగింది అలాగే ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పుడు ఈ కార్పొరేషన్ పరిధిలో ఉండే ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపదలు వచ్చినా హాని జరిగినా అకాల మరణం పొందిన హరీష్ రెడ్డి ఫౌండేషన్ నుండి 10.000 ఆర్థిక సాయం చేస్తానని ఆనాడు మాట ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు దాదాపు పది మంది వరకు ఈ ఫౌండేషన్ ద్వారా మనం తోచిన విధంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసే ఆదుకుంటున్నానని దీన్ని ఆటో డ్రైవర్ అందరు కూడా సహృదయంతో స్వీకరించినందుకు వారి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ పాలకులు మర్చిపోయిన ఈ ప్రాంతంలో ఉండే ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపదలు వచ్చినా ఇబ్బంది ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డ వారిని నాకు తోచిన విధంగా నా ఫౌండేషన్ ద్వారా కడుపులో పెట్టి కాపాడుకుంటానని వారి హరీష్ రెడ్డి తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎండి జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, మెరుగు చంద్రమౌళి, కృష్ణ స్వామి, బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, బోట్ల పోషం, ఆటో యూనియన్ నాయకులు కడారి శ్రీహరి, అనూ భయ్, ఎలకపల్లి అంజయ్య, మధు, బండి రాజు, మైనార్టీ నాయకులు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



## వీరాపూర్‌లో అట్టహాసంగా గృహప్రవేశాలు

మానకొండూర్,నవంబర్ 20(వాయిస్ టుడే):కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు అట్టహాసంగా గృహ ప్రవేశాలు చేశారు. ఈ కార్యక్రమాలకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి పథకం కింద వీరాపూర్ ను పైలట్ గ్రామంగా ఎంపిక చేశామని,అందులో భాగంగానే సొంత ఇల్లు లేని నిరుపేదలకు వందశాతం గృహాలు మంజూరు చేశామన్నారు. ప్రస్తుతం నలుగురు లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకోవడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. గృహప్రవేశాలు చేసుకున్న లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహాల్లో సుఖశాంతులతో ఆనందకరమైన జీవితం గడపాలని, అన్ని శుభాలే చేకూరలని ఎమ్మెల్యే అభిలషించారు.బెజ్జంకి మండలానికి 21విడుతలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.వీరాపూర్ గ్రామ లబ్ధిదారులకు ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,పార్టీ నాయకులు బైర సంతోష్,పులి సంతోష్,గూడెల్లి శ్రీకాంత్,సాదిక్ పాల్గొన్నారు.



## బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, నవంబర్ 20 (వాయిస్ టుడే):బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బాలల దినోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమం మహిళలు, పిల్లలు,వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ చట్టాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని అన్నారు.స్నేహితా కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ బాలల హక్కులను వివరిస్తున్నామని అన్నారు.బాల బాలికలు తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా 1098 హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురవుతున్న పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పెట్టెలో ఫిర్యాదు వేయాలని అన్నారు. బాలలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ బాల్యవివాహాలను నివారించాలని,ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లుగా సమాచారం ఉంటే అధికారులకు తెలియ జేయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మత్తు పదార్థాల వినియోగం, అమ్మకం గురించి సమాచారం ఉంటే నిర్భయంగాతెలియజేయాలని అన్నారు.అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు,చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్లో పిల్లలకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.సైన్ లాంగ్వేజీ లో జాతీయ గేయం పాడిన వారిని,రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించిన ప్రభుత్వ క్రీడా పాఠశాల విద్యార్థులను అభినందించారు.పిల్లల దత్తతకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించి బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గంగాధర్, మండల విద్యాధికారి ప్రభాకర్ రావు పాల్గొన్నారు.



## కన్నుల పండువగా అయ్యప్ప పడిపూజ

చిగురుమామిడి, నవంబర్ 20 (వాయిస్ టుడే): చిగురుమామిడి మండల కేంద్రంలోని బొమ్మనపల్లిలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను కన్నుల పండువగా నిర్వహించారు. తాటి పెల్లి స్వరూప శ్రీనివాస్ దంపతుల కుమారుడు సాయి ప్రశాంత్ కన్నె స్వామి బంధుమిత్రులతో కలిసి తమ స్వగృహంలో బుధవారం రాత్రి శేషం నరసింహచార్యులు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహాపడి పూజను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి 18 మెట్లను పూల మాలలతో అలంకరించి గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించి, ముందుగా గణపతి పూజతో ప్రాంభించి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి, కలశం, అమ్మవారి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామికి వివిధ రకాల పంచామృతాలతో, పూలు, పండ్లతో నైవేద్యం సమర్పించి 18 రకాల అభిషేకాలు గావించి, స్వామి వారికి ఆభరణాలను అలంకరించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. 18 మెట్లలో ఒక్కో మెట్టుకు ప్రత్యేక పూజలు ఆచరించారు. అయ్యప్ప నామస్మరణంతో ఈ ప్రాంతమంతా మారుమోగింది. నుస్తులాపూర్ మణికంఠ ఆర్కెస్ట్రా భజన మండలి వారు ఆలపించిన భక్తి గీతాలతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గురుస్వాములు కన్నస్వాములతో పేటతుళ్ళి ఆటలు ఆడించి తన్మయత్వాన్ని పొందడం జరిగింది. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప భక్తులు, భక్తులకు అల్ప ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సాయిరాం స్వామి, కత్తుల రమేష్ గురుస్వామి, బొల్లి బొల్లి శ్రీనివాస్ గురు స్వామి, రంజిత్ స్వామి, కొంకట రవీందర్ స్వామి, కనకవ్వ స్వామి, బాలయ్య స్వామి, శ్రీనివాస్ స్వామి, రాజు స్వామి, నాగరాజు స్వామి, అనిల్ స్వామి, బిక్షపతి స్వామి, వేణు స్వామి, నరేష్ స్వామి, చందు స్వామి, మహిపాల్ స్వామి, బబ్బి స్వామి, నితిన్ స్వామి, ప్రణయ్ స్వామి, అభి స్వామి, ఆవుల శ్రీకాంత్ స్వామి, నాగర్ల కావ్య చందన స్వామి, పేరం హరిహర స్వామి, కొండ సాయి స్వామి, కొండ వంశీ స్వామి, బర్మవత్ శ్రీను స్వామి, పల్లె మీద కుమారస్వామి, పెనుగంటి రాజు స్వామి, నాగండ్ల బిక్షపతి స్వామి, ఈరల బిక్షపతి, మెడవేని రాజస్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్ 21,22,23 ఆశీర్వాద పండుగలు

### పాల్గొనున్న బ్రదర్ అనిల్ కుమార్

కాజీపేట, వాయిస్ టుడే: బిషప్ జాన్ మార్కండేయ పాస్టర్ గా 40 సంవత్సరాలు ముగించుకుంటున్న సందర్భంగా కాజీపేట రైల్వే స్టేడియం లో నవంబర్ 21,22,23 న ఆల్ఫా ఒమేగా మినిస్ట్రీస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆశీర్వాద పండుగలు నిర్వహించనున్నట్టు రెవరెండ్ నిఖిల్ జాన్ తెలిపారు. గురువారం కాజీపేట మీడియా పాయింట్లు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిఖిల్ జాన్ మాట్లాడుతూ మూడు రోజులు జరిగే ఆశీర్వాద పండుగలకు వర్తమానం అందించటానికి బ్రదర్ అనిల్ కుమార్ హాజరుకానున్నరని అన్నారు. వారితోపాటు అపోస్తుల్ సజీవ రావు, అపోస్తుల్ మాథ్యూస్ కూడా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ జాన్ మార్కండేయ,రెవ. చంద్రమౌళి,రెవ.పోతుల సాంబయ్య,బొక్క రమేష్,రాజేందర్, కొడవటి రవి, శివ, జక్కుల రాజు,ఐలేష్,దార్ల రాజు, కర్ణాకర్, లక్ష్మణ్, కృష్ణస్వామి, రాజేందర్, శ్రీనివాస్, సుధాకర్, ఆకాంక్ష్ పాల్గొన్నారు.



## రోడ్ పనులకు శంకుస్థాపన చేసినారు పనులు మరిచినారు

**అభివృద్ధి పనులు శంకుస్థాపనలకె పరిమితమా ...**

**శంకుస్థాపన చేసిన పనులు వెంటనే ప్రారంబించాలి....**

హుస్నాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లోని వార్డుల ల్లో సి సి రోడ్లు మురికి కాలువల నిర్మాణం కోసం ప్రతి వార్డుకు, 50 లక్షలు రూపాయల నిధులు కేటాయించి పనులకోసం శంకుస్థాపన చేసినారు కానీ నెలలు గడిచిన కొన్ని వార్డుల్లల్లో పనులు ప్రారంభానికి నోచుకోలేదు పట్టణం లో ప్రతి వార్డు లో మురికి కాలువలు సి సి రోడ్ లు నిర్మాణం చేస్తాం అని గొప్పలు చెప్పుకొని తిరగడం తప్ప ఆచరణలో చూపడం లేదు కొన్ని వార్డు లో గతం లో వేసిన సి సి రోడ్ లు భారీ వర్షాలకు దెబ్బ తిని అస్తవ్యస్తంగా తయారు అయినాయి రోడ్డుపై నడవాలంటే వాహనల పై ప్రజల వెళ్లంటే ఇబ్బందులు పడుతున్నారు సి సి రోడ్లు బాగలేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే పరిస్థితి లో లేరు గతం లో అనేక సార్లు అధికారులకు మరియు పాలకులకు గుంతల పడ్డ సి సి రోడ్ల కు మర్మతులు చేపట్టాలని కోరిన ఫలితం లేకుండా పోయింది హుస్నాబాద్ నియోజకవర్గఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర మంత్రి వర్గం లో ఉన్న అభివృద్ధి పనుల కోసం శంకుస్థాపన చేసిన పనులు సరిగా జరుగడం లేదు శంకుస్థాపన చేసిన పనులు ప్రారంబించడానికి నెలలు,, లేక సంవత్సరాలు గడుపుతార అని ప్రశ్నినిస్తున్నాం పట్టణం లో ఇంకా అనేక వార్డులలో శంకుస్థాపన చేసిన పనులు ప్రారంభం కాలేదు కనీసం ఇప్పటికై మంత్రి వర్యులు పట్టించు కోని వెంటనే శంకుస్థాపన చేసిన పనులు ప్రారంభించాలని కోరుతున్నాము లేకుంటే ప్రజల పక్షాన నిలబడి బి ఆర్ యస్ పార్టీ పోరాటం చేస్తంది అని తెలుపుతున్నాం ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ యూత్ వింగ్ పట్టణ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్ పాల్గొన్నారు.



## సిరిసిల్ల పట్టణం సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి: మాల మహానాడు

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం సిరిసిల్ల లోని 39 వార్డు లపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉన్నది. చాలా వార్డులలో కుక్కలు, పందులు, కోతులతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలి. మురికి కాలువలు చాలా వరకు శిధిలావస్థకు చేరాయి. రోడ్డు ప్రక్కన, మురికి కాలువ ల పక్కన చెట్లు, పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. మున్సిపల్ ఆటోలు, ట్రాక్టర్లు, జెసిపిలు, ఇతర వాహనాలు చాలా వరకు రిపేర్ లో ఉన్నవి. అని అధికారులు తెలియజేస్తున్నారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడానికి గల కారణాలు తెలియడం లేదు. గత ప్రభుత్వంలో స్వచ్ఛ సిరిసిల్ల అని పేరు ఉండేది. కానీ నేటి పరిస్థితి చాలా దారుణంగా ఉంది. స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, స్థానిక ఎంపీ బండి సంజయ్, ఇతర ప్రజా ప్రతినిధులు సిరిసిల్ల పట్టణం పై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కొంపెల్లి విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 13 మండలాల్లో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు

**జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మి నారాయణ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 20: జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో తేదీ 21 శుక్రవారం రోజున జిల్లాలోని 13 మండలాల్లో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. నవంబర్ 7న పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో 8వ తరగతి నుండి ఒకరు 9వ తరగతి నుండి ఒకరు 10వ తరగతి నుండి ఒకరు మొత్తం ముగ్గురు మండల స్థాయిలో జరగబోయే మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని, మండల స్థాయిలో కన్వీనర్స్ కోకన్వీనర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక గత 36 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిసస్తుందన్నారు.

# రెండో వేములాడగా కొనసాగుతున్న శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి దేవాలయం

**ప్రహరీ గోడ తవ్వుతుండగా బయటపడిన భారీ శివలింగం...**

**గ్రామస్తుల సహకారంతో రేణుక నది ఒడ్డున 2006లో దేవాలయ నిర్మాణం**

**శివరాత్రి పర్వదినాన ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**పొట్లపల్లి గ్రామం అంటేనే పురాతన విగ్రహాలకు పుట్టినూరుగా మారింది...**

**పొట్లపల్లి దేవాలయ చరిత్ర వాయిస్ టుడే దిన పత్రికప్రత్యేక కథనం...**





హుస్నాబాద్, (వాయిస్ టుడే ప్రతినిధి) నవంబర్ 21 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామంలోని శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి ఆలయం రెండో వేములవాడగా ఎంతో పేరు ప్రతిష్టలు పొందుతున్నది. ఈ సందర్భంగా పొట్లపల్లి గ్రామం అంటేనే దేవాలయాలకు పుట్టినిల్లుగా మారింది. గ్రామంలో ఎన్నో ప్రార్ధన విగ్రహాలు గతంలో బయటపడ్డాయి.పొట్లపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం రామాలయం ఇంకా ఎన్నో ఈ ప్రాంతంలో పురాతన దేవాలయాలు ఇప్పటికే ఉన్నాయి.1996 సంవత్సరంలో పొట్లపల్లి గ్రామంలో చిలువేరు పోచయ్య అనే గ్రామస్తుడు ఇల్లు నిర్మాణం కొరకు ప్రహరీ గోడ కొరకై పునాది తీస్తుండగా అతి పెద్ద భారీ పురాతన శివలింగం బయటపడింది దీంతో గ్రామస్తులు పూజలు అభిషేకాలు చేసి బయటకు తీసి ఎండోమెంట్ అధికారులకు సమాచారం అందించగా ఆనాటి రెవెన్యూ అధికారులు శివలింగాన్ని ఎండోమెంట్ కి అప్పచెప్తామని తరలించే ప్రయత్నం చేయగా గ్రామస్తులు అందరూ అధికారులతో మాట్లాడి గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయంలో తాత్కాలికంగా జల ప్రతిష్ట చేసి నిత్యం పూజలు చేశారు.

**"దాతల సహాయ సహకారాలు"**

పొట్లపల్లి గ్రామస్తుల దాతల సహకారంతో 2006లో రేణుక నది ఒడ్డున శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి దేవాలయం నిర్మించారు. శ్రీ మదన సరస్వతీ స్వామి బసవ కళ్యాణి పీఠం గారిచే శివలింగం దేవాలయంలో ప్రతిష్టించారు. వేలాది మందిభక్తుల, అర్చకుల ఆధ్వర్యంలో హెూమాలు నిర్వహించారు.ప్రతి శివరాత్రి రోజున పెద్ద ఎత్తున జాతర దాదాపు 5 లక్షల మంది భక్తులు హాజరవుతారని తెలిపారు. ఆనాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న పొట్లపల్లి గ్రామం నేటి సిద్దిపేట జిల్లాలో రెండు వేములడగా దేవాలయంగా పేరుగాంచింది. 2019 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ పరిధిలోకి దేవాలయాన్ని ప్రభుత్వం చేర్చేది ప్రస్తుతం ఎండోమెంట్ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఈవోగా పి కిషన్ రావు అర్చకులుగా సతీష్ శర్మ నరసింహా మూర్తి వాసుదేవ శర్మ కొనసాగుతున్నారు. జిల్లా నాయకులు జిల్లా అధికారులు ప్రపంచ పర్యాటకలు తరచూ సందర్శిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు.

**"మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి"**

ఆలయ అభివృద్ధికి స్థానిక మంత్రి పోన్నం ప్రభాకర్ ఎంతో కృషి చేస్తున్నారు.గత బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ కూడా ఆలయ అభివృద్ధికి ఎంతో సహకరించారు. ప్రస్తుతం బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ప్రతి సంవత్సరం జరిగే శివరాత్రి ఉత్సవాలు ఇక్కడ ఘనంగా నిర్వహిస్తున్నారు ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక మంత్రి ప్రభుత్వ తరపున స్వామివారికి పట్టి వస్త్రాలు కూడా సమర్పిస్తారు. ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలోనే శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి దేవాలయం పెద్దదిగా కొనసాగుతుంది....



## విద్యార్థినీ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**విశ్రాంత న్యాయమూర్తి పి జయ బాబు**

కృష్ణాజిల్లా-గన్నవరం: విద్యార్థినీ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలోనూ ముందుండాలని దానికి కావాల్సిన సమాచారం అంతా గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంటుందని విశ్రాంత న్యాయమూర్తి శ్రీ పుల్లెల్లి జయ బాబు ముస్తాబాద్ శాఖ గ్రంథాలయము నందు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరై సందేశం ఇచ్చారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ ఇమామ్ అధ్యక్షతన జరిగిన సమావేశము నందు ఆయన మాట్లాడుతూ తాను చిన్నప్పటినుండి సెలవు దినములలో గ్రంథాలయంలోనే ఎక్కువగా గడిపే వాడినని తాను ఉన్నత స్థితికి రావడానికి గ్రంథాలయాలు కూడా కారణమని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ వేమూరి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం అరగంట పాటు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవాలని సూచించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మేచినేని విజయ సారధి మాట్లాడుతూ దాదాపు 60 సంవత్సరాల నుండి ముస్తాబాద్ గ్రామంలో గ్రంథాలయం ఉందని దానిని దానిని ఉపయోగించుకోవలసిన బాధ్యత ప్రస్తుత బాల బాలికలదే అని అన్నారు.. కార్యక్రమంలో జాహ్నవి స్కూల్ కరెస్పాండెంట్ శ్రీమతి శివ పార్వతి, లైబ్రేరియన్ శ్రీమతి జ్యోతి కుమారి వివిధ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వారోత్సవాల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి వినతిపత్రం అందించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు




హుజూర్ నగర్ నవంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) : తెలంగాణ శాసనమండలి సభ్యులు కామ్రేడ్ నెల్లికంటి సత్యంకి జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు గురువారం వినతి పత్రం అందజేశారు. హుజూర్ నగర్ మండలంలోని గోపాలపురం గ్రామంలో సిపిఐ పార్టీ జాత కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కలిసి బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ చట్టపరంగా ఇవ్వాలని గత కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమం చేస్తూ జేఏసీగా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగిస్తున్నామని తెలిపారు ఇట్టి ఉద్యమాన్ని శాసన మండలి లో ప్రస్తావించి బీసీలు 42 శాతం చట్టపరమైన రిజర్వేషన్ సాధించే విధంగా ఉద్యమానికి తోడ్పాటు అందించవలసిందిగా వారు కోరారు ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు, లక్కవరం గ్రామ అధ్యక్షులు ఓరుగంటి మధు, బూరుగడ్డ గ్రామ అధ్యక్షులు ఎరగని గురుస్వామి, గోపాలపురం గ్రామ యూత్ అధ్యక్షులు చికూరి అశోక్ గౌడ్, చిలక రాజు అజయ్ కుమార్, హుజూర్నగర్ వార్డు ఇన్చార్జిలు కర్ణ కృష్ణ, శెట్టి శ్రీనివాస్, నిమ్మన కోటి శివ, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కొట్టు శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# సమన్వయంతో పని చేసి పనులు పూర్తి చేయాలి

**అభివృద్ధి పనులకు స్థలాలు గుర్తించాలి.**

**నిర్ణీత గడువులోగా అందుబాటులోకి తీసుకురావాలి.**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 20 : వేములవాడ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ఇతర అంశాలపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష,హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్,జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్, రహదారులు %ఁ% భవనాలు, పంచాయితీ రాజ్, గృహనిర్మాణ, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులతో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సమీక్ష నిర్వహించారు.

లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి, సరఫరాలో ఇబ్బందులు దూరం చేసేందుకు వేములవాడ నియోజకవర్గానికి 220/11, 133/11 ఒక్కొకటి 33/11 (11) సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని విప్ వెల్లడించారు. ఆయా సబ్ స్టేషన్ల పురోగతి పై ఆరా తీశారు. రైతు విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి 50 ఎకరాల భూమి గుర్తించాలని, తాత్కాలిక భవనం కేటాయించాలని సూచించారు. ఈ భవనాలను సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారని తెలిపారు.

పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద మంజూరైన పనుల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. 10 కోట్ల రూపాయలు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని, సామాజిక భవనాలు, తదితర వాటికి ఈ నిధులను కేటాయించడం జరిగిందని వివరించారు.

15 కోట్ల రూపాయలను పంచాయితీ రాజ్ శాఖ ద్వారా మంజూరు చేయించి, పనుల జాతర కార్యక్రమం చేపట్టడం జరిగింది. పనుల జాతరలో భాగంగా గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, మొదలైన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన పనుల పురోగతిపై ఆరా తీశారు. బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణాల పనులు ప్రారంభం కాకుండా ఉన్న వాటిని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, రహదారి నిర్మించే ప్రదేశాల్లో వేసిన విద్యుత్ స్తంభాలను తొలగించి, రహదారులు నిర్మించాలని ఆదేశించారు.సమస్యలు ఉంటే సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల సవాల్‌ను స్వీకరించి ఎమ్మెల్యే నాయిని

**గన్ మెన్లు లేకుండా ఒంటరిగా హనుమకొండ బస్టాండ్ వెళ్లిన ఎమ్మెల్యే**

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అర్థం లేని మాటలు మాట్లాడడం సరికాదు**

**చిరు వ్యాపారుల యోగక్షములు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నాయిని**




హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ నగరం అభివృద్ధిలో వెనుక ఉందని..ఎమ్మెల్యే పై నగర ప్రజలందరూ అసంతృప్తిగా ఉన్నారని..గన్ మెన్ లు లేకుండా దమ్ముంటే బస్టాండు వెళ్లగలవా అని సవాల్ విసిరిన బీఆర్ఎస్ నేతల సవాల్ ను స్వీకరించినట్టు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గన్ మెన్ లు లేకుండానే గురువారం హనుమకొండ బస్టాండ్ కు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను ఎప్పుడు ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల పక్ష నిలబడ్డానే కానీ హంగు ఆర్భాటాలకు ముందు వరుసలోలేనని వెల్లడించారు. గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు కూడా యూనివర్సిటీ విషయాలపై సవాల్ విసిరినప్పుడు కనీసం ముందుకు రాని నాయకులు ఇప్పుడు గన్ మెన్ లు లేకుండా తిరగాలని నాపై సవాల్ వేయడమంటే హాస్యస్పదమని అన్నారు. రాజకీయాల్లో దిగజారుడు పనులు చేస్తూ రాజకీయాలను భ్రష్టు ప్రశ్నించిన రాజయ్య కూడా నా యొక్క పనితనాన్ని విమర్శిస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా కనబడుతున్నాయన్నారు. గత ప్రభుత్వం కట్టించినప్పటికీ లబ్ధిదారుల దగ్గర డబ్బులు తీసుకుని కాలయాపన చేసి లంచగొండులుగా మారింది మీరు కాదా అని ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో మీరు పరిపాలించిన కాలం మొత్తం ప్రజలకు ఏమి చేయలేదని ప్రజలు పక్కన పెడితే ఇంకా బుద్ధి లేనట్టుగా మాటలతో పబ్బం గడుపుతూ కేవలం మాటల వరకే మీ యొక్క మీనమేషాలు చూపించడం ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గతంలో విద్యావంతులుగా ఉండి ఎందరో పిల్లలకు ఆదర్శవంతంగా ఉండి ఇప్పుడు దొరగారి దొడ్డిలో బానిసవ్వడం ఆ దొరగారి మెప్పుకోసం ఊకదంపుడు ఉపన్యాసాలు అర్థం లేని మాటలు మాట్లాడడం సరికాదన్నారు. మంచి వ్యక్తి తప్పుడు పార్టీలో ఉన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని ఏద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సవాలు స్వీకరించి స్థానికంగా ఉన్న చిరు వ్యాపారులను ఆత్మీయంగా పలకరిస్తూ అభివృద్ధి విషయాలపై వారిని నేరుగా అడిగి తెలుసుకున్నారు.



## కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దర్శించుకున్న ఉప కమిషనర్ సంధ్యారాణి

భీమదేవరపల్లి, నవంబర్ 20, (వాయిస్ టుడే ప్రతినిధి) ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం భీమదేవరపల్లి మండలం హనుమకొండ జిల్లా నందు గురువారం రోజున కార్తీక అమావాస్య సందర్భంగా చండీ హోమం నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి ఆలయ ఈవో పి కిషన్ రావు, వరంగల్ జోన్ ఉప కమిషనర్ సంధ్యారాణి, మెదక్ జిల్లా సిద్దిపేట్ డివిజన్ ఆలయ ఈవో ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, భక్తులు, పుర ప్రముఖులు అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## హక్కుల సాధనకు తురక కశాలు ఏకమై పోరాడేందుకు సిద్ధం కావాలి

**ఇమాంపేటలోజెండాఆవిష్కరించిన రాష్ట్రకమిటీఅధ్యక్షులు బడే సాబ్**

మాడ్గులపల్లి(తిప్పర్తి) నవంబర్ 20 (వాయిస్ టుడే): తెలంగాణ తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు గురువారం నల్లగొండ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో జిల్లాలోనీ 6 గ్రామాలలో సంఘం జెండాలను రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు బడే సాబ్ ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర కమిటీ సభ్యులు మౌలాన అక్బర్ ఖాన్ హాజరయ్యారు. తిప్పర్తి మండలం ఇమాంపేటలో మొదటి జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మాటాడుతూ తురక కాశాల హక్కుల సాధనకు జరిగే పోరాటానికి అందరూ ఏకం కావలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షరీఫ్, లీగల్ సెల్ అడ్వైజర్ సయ్యద్ యమిన్ బాషా, యాదాద్రి జిల్లా అధ్యక్షులు షేక్ కరీం, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మౌలానా. షేక్ రంజాన్ షేక్ లతీఫ్ షేక్ అలీ షేక్ కమల్ షేక్ మహమూద్ షేక్ మౌలానా. షేక్ భాష తదితరులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్వీ అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్ రావు

ఝరాసంగం సంగారెడ్డి జిల్లా నవంబర్ 20: ఝరాసంగం జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్వీ అధ్యక్షుడు పి.రాకేష్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొనింటి మాణిక్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,మాజి సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవికిరణ్,మాజి సర్పంచ్ మహిపాల్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప,నాయకులు ముర్తుజా, మధు,మనోజ్ తదితరులు పాల్గొని కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## బోడుప్పల్ ఎన్టీఆర్ విగ్రహ తరలింపు ఆలోచనను విరమించుకోవాలి

వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 20 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో అన్న ఎన్టీఆర్ విగ్రహ తరలింపు ఆలోచన చేస్తున్నారని తెలిసి మేడ్చల్ నియోజకవర్గం నాయకులు వాసునూరి సన్నీ అధ్యక్షతన మల్కాజ్గిరి పార్లమెంట్ నాయకుల సమావేశం బోడుప్పల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ కన్వీనర్ అశోక్ కుమార్ గౌడ్ మరియు ఇంద్రకీలాద్రి దేవస్థానం బోర్డు మెంబర్ హరికృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహాన్ని యధా స్థితిలో ఉంచాలని అన్న విగ్రహాన్ని తాగితే అగ్నిగుండం అవుతుందని అధికారులను మరియు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే ఎన్టీఆర్ విగ్రహానికి కావాల్సిన మరమ్మత్తులు చేపించి అంగరంగ వైభవంగా మరోసారి సభను నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది. హరికృష్ణ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అని ఆ యొక్క విగ్రహాన్ని ముట్టితే తెలుగు ప్రజల ఆగ్రహానికి నోచుకోక తప్పదని హెచ్చరించారు.అలాగే వాసునరీ సన్నీ మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని తొలగిస్తామంటే సహించేది లేదని, అలాగే ఎవరు పడితే వారు ఎన్టీఆర్ విగ్రహం గురించి మాట్లాడితే సహించబోయేది లేదని ఆయన తెలుగుదేశం పార్టీ సొత్తు అని తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అని తెలియజేశారు. అతి త్వరలో విగ్రహాన్ని మరమ్మతులు చేపించి మరో సభను ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేయబోతున్నామని తెలియజేశారు.

## ఆలయ పునర్నిర్మాణం కోసం నిధుల గురించి మంత్రి కొండా సురేఖను కలిసిన జిల్లా నేతలు



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 20: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో దాదాపు 700 సంవత్సరాల పైగా చరిత్ర గల అతి పురాతన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పూర్తిగా శిథిలావస్థలో ఉంది, కావున నూతన ఆలయం నిర్మించుటకు నిధులు మంజూరు చేయవలసిందిగా సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ప్రత్యేక చొరవతో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ ని కలవడం జరిగింది, ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ తప్పకుండా ఆలయ పునః నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామని మాట ఇవ్వడం జరిగింది, మంత్రి ని కలిసిన వారిలో మాజీ %వీూజ% సభ్యులు గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు బద్దిపడిగే అనిల్ రెడ్డి ఉన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 20: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి.వీరబాబు ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, టిపిసిసి జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ,విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రంథాలయాలను అధునాతనంగా తీర్చిదిద్దుతున్నారని, క్రమశిక్షణగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని , అలాగే సమాజంలో ఆదర్శంగా నిలవలన్నారు.ఈ కార్యక్రమంలో జల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, లైబ్రరీయన్స్ కరుణ కుమారి,నవీన్,మృదుల తదితరులు పాల్గొన్నారు.



## నయా ఔరంగాజేబ్ లా తయారైన కాంగ్రెస్ ప్రభుత్వం

**బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్:**

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 20 : కేంద్ర ప్రభుత్వము తెలంగాణ రాష్ట్రంలో వేగవంతమైన అభివృద్ధి కొరకు చేపడుతున్న హైవేల నిర్మాణం కొరకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ తమ అసమర్థత వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో బిఆర్ఎస్ నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు అలసత్వం వల్ల అసంపూర్తిగా నత్తనడకనడక నడుస్తున్న నేషనల్ హైవే పనులను చేతకాక హిందూ దేవాలయాలను కూల్చివేయడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి,పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బండి గార్డెన్స్ రోడ్ వద్ద ఉన్న బంగారు మైసమ్మ తల్లి ఆలయాన్ని తొలగిస్తామని వచ్చిన జాతీయ రహదారుల అధికారులు మరియు ఆర్ అండ్ బి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన నారాపల్లి వద్ద ఉన్న మసీదును తొలగించే దమ్ము లేని దద్దమ్మ, దద్దమ్మ ప్రభుత్వము హిందూ దేవాలయాలు మాత్రం కూల్చివేయడానికి ముందుకు రావడం దుర్మార్గమని విమర్శించిన సుదర్శన్ రెడ్డి, హిందూ దేవాలయాల జోలికొస్తే క్షమించే ప్రసక్తే లేదని బీజేపీ నాయకులు మరియు హిందూ సంఘాల నాయకులు హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పవన్ రెడ్డి, మరియు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీపై తాజా మార్గదర్శకాలు

ఝరాసంగం, నవంబర్ 20: ఝరాసంగం శ్రీ శక్తి భవనంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం 11:30 గంటలకు నిర్వహించిన జూమ్ మీట్ సమావేశంలో మండలంలోని ఐకేపీ సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు. సమావేశంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి సంబంధించిన తాజా మార్గదర్శకాలను ఐకేపీ ఏపీఎం బాగయ్య వివరించారు. ఇందిరమ్మ చీరల పంపిణీ మండల స్థాయిలో ప్రారంభం కానున్న నేపథ్యంలో మహిళలు ఆధార్ కార్డు తప్పనిసరిగా చూపించాలని, చీరను తీసుకునే సమయంలో వారి ఫోటో యాప్‌లో తీసి అప్‌లోడ్ చేయాలని అధికారులు స్పష్టం చేశారు. అదేవిధంగా సభ్యులు చీరల పంపిణీపై రోజువారీ నివేదికలు సమర్పించాలని, మహిళా సంఘాల ద్వారా ఇంటింటికి చేరుకొని చీరల పంపిణీ పూర్తిచేయాలని సూచనలు అందించారు.



## కేంద్రమంత్రి బండి సంజయ్‌పై ఉన్న టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు.. హైకోర్టు కొట్టివేత

**టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారుబీ బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి**

**సిరిసిల్ల టౌన్ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్**

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 20: బండి సంజయ్ పై అక్రమంగా పెట్టిన పేపర్ లీకేజీ కేసు హైకోర్టు కొట్టివేత. కేటీఆర్ కు చెంపపెట్టని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి అన్నారు. హైకోర్టు పేపర్ లీకేజీ కేసు కొట్టి వేయడాన్ని హర్షిస్తూ గురువారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌక్ వద్ద స్థానిక బిజెపి నాయకులతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం గోపి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కేటీఆర్ బండి సంజయ్ పై అక్రమంగా పెట్టిన టెన్త్ పేపర్ లీకేజీ కేసు పెట్టించాడని, తన ఇంట్లో కార్యక్రమం ఉందని చెప్పిన పోలీసులు అరాచకంగా తనను అర్ధరాత్రి అరెస్టు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ కేసు నిరాధారమైనదని హైకోర్టు తీర్పు వేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే ఎల్లారెడ్డిపేట మండలంలో బిజెపి శ్రేణులపై కేటీఆర్ అక్రమ కేసులు పెట్టించాడని, గత ప్రభుత్వంలో కేటీఆర్ అధర్మంగా బిజెపి నాయకులపై పెట్టించిన కేసులు ధర్మ యుద్ధంతో గెలుస్తామని స్పష్టం చేశారు. అధికార దుర్వినియోగం చేసి భయభ్రాంతులకు గురి చేసే విధంగా పెట్టిన దొంగ కేసుల్లో ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని తెలిపారు. సిరిసిల్లలో రైతులు గోసపడుతుంటే రెండేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ పత్తా లేడని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గెలుపు కోసం ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ స్థానిక బిజెపి నాయకులు, బిజెపి కార్యకర్తలు,పాల్గొన్నారు.

## వేములపల్లి ఎస్సైపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన రైతు దంపతులు



వేములపల్లి నవంబర్ 20 (వాయిస్ టుడే ): తన భూమిని అక్రమంగా అడ్డుకుంటున్నారని ఇట్టి విషయంలో అడ్డుకున్న వారికి సహకరిస్తున్న వేములపల్లి ఎస్ఐ మాపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తూ ఎస్ఐపై ఎస్పీకి ఫిర్యాదు చేసినట్టు బాధితులు బొంగర్ల సైదమ్మ మల్లేష్ లు తెలిపారు. గురువారం వేములపల్లి మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బుగ్గ బాయి గూడెం శివారులోని సర్వే నెంబర్ 9 10 11 లోని భూమి కలదు. అట్టి భూమి గత కొన్ని సంవత్సరాలుగా మేమే సేద్యం చేస్తూ ఉన్నామని వివరించారు. 19 తారీకు రోజు నా యొక్క భూమి పంట పండగ వ్యవసాయ కూలీలతో పొలం కోయించడం జరిగింది. కుయించి నటువంటి మెదలను నా పక్క పొలంనకు చెందినటువంటి నంద్యాల సరిత వెంకట్రెడ్డి మహేందర్రెడ్డి మహిపాల్ రెడ్డిలు అడ్డుకొని నన్ను భయభ్రాంతులకు గురి చేశారు, భయపెట్టడంతోపాటు పొలాన్ని కోపించకుండా మమ్ములను అడ్డుకున్నారు. ఈ విషయమై స్థానిక పోలీసులను సంప్రదించగా ఎస్సై వెంకటేశ్వర్లు మాపై దురుసు గా ప్రవర్తిస్తూ పోలీసులను పంపించి మా మేదల ను నాయొక్క ట్రాక్టర్ లో తీసుకెళ్తున్న సమయంలో నా ట్రాక్టర్ ను,మెదను పోలీస్ స్టేషన్కు తెప్పించుకొని గత రెండు రోజులుగా నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ విషయమై నేను నా భార్య ఇరువురం కలిసి ప్రాదేయపడిన మమ్ములను బెదిరింపులకు గురి చేస్తు అవసరమైతే రౌడీషీట్ ఓపెన్ చేస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆ దంపతులు తెలిపారు. ఈ ఈ విషయమై బుధవారం నల్గొండలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు మాకు నంద్యాల వెంకటరెడ్డి కుటుంబం పైన ప్రాణహాని ఉన్నదని ఈ సందర్భంగా తెలిపారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లావైద్య,ఆరోగ్యశాఖఅధికారి పుట్ల. శ్రీనివాస్**

మాడుగుల పల్లి నవంబర్ 20 (వాయిస్ టుడే )ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు వైద్య సేవలను అందించాలని జిల్లావైద్య,ఆరోగ్యశాఖఅధికారి పుట్ల. శ్రీనివాస్ అన్నారు. గురు వారంనల్లగొండజిల్లా,వేములపల్లి మండలం పాములపహాడ్ గ్రామంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి ఆసుపత్రిలోని రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు.ఒపీ విభాగం, ల్యాబ్, పేషెంట్ వార్డులతో పాటు ప్రసూతి గదిని పరిశీలించారు. అనంతరంఆయనమాట్లాడుతూ శీతాకాలంలోవిపరీతమైన చలి కారణంగా వ్యాపించే సీజనల్ వ్యాధులు,అంటు వ్యాధులు, అసంక్రమిత వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహనకల్పించాలని వైద్యధికారికి,ఫీల్డ్ స్టాఫ్ , సిబ్బందికి కి ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా సామాజిక వ్యక్తిగత పరిశుభ్రత అంటువ్యాధుల నిర్మూలన తదితర అంశాలపై ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించాల్సిన కార్యక్రమాల ప్రాముఖ్యతను వైద్య ఆరోగ్య సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాములపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డా.ఎ.సత్యనారా యణ, డా. సంజయ్, స్టాఫ్ నర్స్ రాములమ్మ,ల్యాబ్ టెక్నీషియన్, లక్ష్మినారాయణ, ఫార్మసిస్ట్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## దేవాలయానికి దూరంగా వైన్స్ ఉండాలి

**కాంగ్రెస్ మండల కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్ డిమాండ్**

**కొత్తకొండ వైన్స్ కు నిబంధనలు వర్తించవా ?**



భీమదేవరపల్లి,నవంబర్ 20, (వాయిస్ టుడే ప్రతినిధి) ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయానికి అతి సమీపంలో వైన్స్ ఉండడం గమనార్హం. అబ్కారి శాఖ నిబంధనల ప్రకారం బడికి, గుడికి ,రహదారులకి దూరంగా ఉండాలని నిబంధన ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ఈ నిబంధనలను తుంగలో తొక్కుతున్న కొత్తకొండ లిక్కర్ దుకాణం యజమాని. దేవాలయ కమాన్ కి అతిథి సమీపంలో, ప్రతి సోమవారం కమాన్ పరిసర ప్రాంతంలో వారసంతా జరుగుతుంది. ఇట్టి సంతలో చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఈ సంతకు రావడం జరుగుతుంది. సోమవారం రోజున సంతకు వచ్చిన మహిళలకు ఇబ్బందులకు గురవుతున్నారు. దేవాలయం దగ్గర వైన్స్ ఉండడం వల్ల దేవాలయ పరిసరాలలో ఎక్కడ చూసిన ఖాళీ సీసాలను పగులగొట్టి వచ్చే భక్తులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉంటున్నాయని భక్తులకు మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని పలువురు భక్తులు చర్చించుకుంటున్నారు. గతంలో ఈ వైన్స్ కు నిబంధనలకు విరుద్ధంగా ఉందని సదరు వ్యక్తి వైన్స్ ముందు ఫ్లకార్డులతో నిరసన తెలపడంతో దేవాలయానికి దూరంగా వైన్స్ ను తరలించడం జరిగిందని అప్పుడు ఉన్న నిబంధనలు ఇప్పుడు ఎందుకు వర్తించవా అని మాడుగుల సంపత్ కుమార్ ప్రశ్నిస్తున్నాడు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి భక్తుల మనోభవాలు భంగం కలగకుండా దేవాలయానికి దూరంగా తరలించాలని వారు కోరారు. లేనియెడల వైన్స్ ముందు ధర్నా కైనా సిద్ధమని హెచ్చరించాడు.